Tanjore Saraswathi Mahal Series No. 8.

MAIRAVANACHARITRA

BY

KACHANA,

A DWIPADA KAVYA.

•

CRITICALLY EDITED

BY

SRI V. SUNDARA SARMA,
Pandit, Saraswathi Mahal Library, Tanjore.

AND

SRI A. MAHADEVA SASTRI,
Pandit, Saraswathi Mahal Library, Tanjore.

PUBLISHED

BY

SRI S. GOPALAN B.A.B.L.,

Honorary Secretary for the Administrative committee, T.M.S.S.M. Library, Tanjore.

1950.

తంజావూరు సరస్వతీ మహాల్ ప్రచురణము - 8

మైరావణచరిత్ర

(కాచనవిరచితము)

పరిష్కర్తలు

శ్రీ వి. సుందరశర్మ,

పండితుడు, సరస్వతీమహాల్ గ్రంథాలయము,

తంజావూరు.

శ్రీ అ. మహాదేవశాస్త్రి,

పండితుడు, సరస్వతీమహాల్ గ్రంథాలయము,

తంజావూరు.

ప్రకాశకులు

శ్రీ S. గోపాలన్, B.A., B.L,

గౌరవకార్యదర్శి, సరస్వతీమహాల్ గ్రంథాలయము,

తంజావూరు.

1950.

25147
25.3.73

NATIONAL ART PRESS
91, MOUNT ROAD, TEYNAMPET
MADRAS—18

PREFACE

The Saraswathi Mahal Library in Tanjore represents the synthesis of the three different cultural influences, the Tamilian Cholas, who ruled till the middle of the 13th century, the Telugu Nayaks who ruled till the middle of the 17th century and the Maharashtra Kings who ruled till the middle of the 19th century. This great cultural fusion was finally enriched still further by the impact of influences from the West, and of the East India Company. The contribution of Telugu Nayak Kings of Tanjore to what may be called the Tanjore school of Telugu literature, is tremendous and still remains to be fully assessed by the world of Telugu scholarship. Many of the Nayak Kings were themselves remarkable writers and it was but natural that they encouraged talented authors and also enriched their archives with rare Telugu works of their times. This is part of the explanation for the remarkable collection in the Telugu section of the Saraswathi Mahal, the other part consisting in the fact that Telugu continued to hold an honoured place under the Maharashtra Kings of Tanjore, some of whom like Raja Shahaji were reputed Telugu scholars and made frequent additions to the Telugu collection.

The following are some of the important Telugu works which we are publishing in a series.

1, Ramayanamu by KATTA VARADARAJU,

2. Taladasapranapradeepika by GOVINDA KAVI.

3. Andhra Kamandakamu by ZAKKARAJU VENKATA - KAVI.

4. Ragunathanayakaabhyudayamu by VIJAYARAGHAVA NAYAKA.

5. Rajagopalavilasamu by KALAYA,

6. Kusalavopakhyanamu by RAMANARYA,

7. Dwipada Bhagavatamu (10th Skandha by) MADIKI SINGANARYA.

8. Vipranarayanacharita by VIJAYARAGHAVA NAYAKA.

9. Ragunathaabhyudayamu by VIJAYARAGHAVA NAYAKA.

Mairavanacharita, published in the following pages, was selected for publication mainly for its remarkable popular appeal. It is a folksong about Rama and Lakshmana being carried away at the instance of Ravana by Mairavana from Lanka to Patala Lanka, and their final rescue by Hanuman. We see from another text of the work available in the Madras Government Oriental Manscripts Library, that KACHANA is the author of this work. He calls himself a master of the Dwipada metre. His father is stated to be MALLADI AYYALANNA and his mother LAKKAMAMBA. His place of residence is mentioned as CHELALURU in the northern parts of Srigiri, which can be indentified with Tirupati. The author has dedicated his work to CHENNAKRISHNA, the patron deity of his place.

The whole story is told in simple and homely couplets. Our Pandits Sri A. Mahadeva Sastri and Sri V. Sundara Sarma, who are both able Telugu scholars, have edited the work with critical notes and have also contributed an introduction which, we hope will be found valuable. They have removed scriptoral errors in the manuscripts as far as they could, except where they felt that correction would be of doubtful advantage. We hope that the Telugu speaking public will welcome this work as a valuable recorded version

of a well-known story, which holds our attention as much as the oriental epics.

We are grateful to the Government of Madras for the timely financial assistance given to us to preserve and bring to light the remarkable treaures in the Saraswati Mahal. We are especially grateful to our Premier Sri P. S. Kumaraswami Raja and our Education Minister Sri K. Madhava Menon for the keen interest they evince in our Library.

Tanjore,
1950.

S. GOPALAN,
Honorary Secretary.

తొలిపలుకు.

—: కవి ప్రశంస :—

ఈ మైరావణ చరిత్రను రచించిన కవి "కాచన" యని యూహించుట కాధారమున్నది. తంజావూరు సరస్వతీమహాల్ ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమందలి తాటాకులప్రతియందు గ్రంథకర్త పేరు కానరాదు. కాని మద్రాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖితపుస్తక భాండాగారప్రతియందు కవి నామధేయము కన్పడుచున్నది. ఈ రెండుప్రతులును నేకకర్తృకములా లేక భిన్న కర్తృకములాయని చర్చించి చూచినప్పుడు పాఠభేదములున్నను, కథాసంవిధానపద్ధతి, శైలిమున్నగు వానినిఁబట్టి చూడ నేకకర్తృకములనియే నిర్ధరింపవీలగుచున్నది. ఈ పరిష్కరణము శుద్ధముగా తంజావూరు ప్రతిననుసరించి యున్నది. కవినామ వంశప్రతిపాదకములగు పద్యములను మద్రాసు ప్రభుత్వప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారపు ప్రతిననుసరించి యథామాతృకముగానిందు పొందుపరుచుచున్నాము.

"కౌశికగోత్రమున ఘనతకు నెక్కి
సర్వ విద్యలయందుఁ జతురుఁడై యున్న
నలరంగ మల్లాది యయ్యలన్నకును
రమణిరత్నంబైన లక్కమాంబకును.
నొకసుతుఁడు ధీరుఁడు వంశాన్వయుండు
శ్రీహరికులజుఁడు చిట్టయసోదరుఁడు
కరమర్థితోడుత కాచనను వాఁడ"

కౌశిక గోత్రోద్భవుఁడగు మల్లాద అయ్యలన్నకును లక్కాంబకును జన్మించిన వాఁడు "కాచన" యని దీనినిఁబట్టి తెలియుచున్నది.

"......శ్రీగిరి నుత్తరంబునను
విలసితమైన యాచెలులూరిలోన
అవతారమైయున్నయట్టి యహోబ్బ

నాకులదైవంబు నన్నేలుసామి
హరిచెన్నకృష్ణుని నాత్మలోఁదలఁచి"

శ్రీగిరికి (తిరుపతియో లేక శ్రీశైలమో) ఉత్తర భాగమందు "చెలులూరను" గ్రామమందున్న తన యిష్టదైవమగు "హరిచెన్నకృష్ణు"నికి కవి తనగ్రంథమునంకితము చేసినట్లు తెలియుచున్నది. అదేప్రతియందు మరియొకచోట

"అరయ వాధేవల్లి హర్మ్యభాగమున
దివ్యావతారమై తిరముగానున్న
ఆలలోకారాధ్యునాగమ వినుత
చెన్నకృష్ణుని నాదు చిత్తంబులోన"

అని కన్పడుచున్న వాక్యములఁబట్టి కూడ వాధేవల్లికి చెలులూరను నామాంతరమేమో? దీనిని నిర్ధరించు పట్లనాధారములు దొరకనందున దీనినిర్ణయభారము సహృదయులగు పండితులపై వదలి వేయుచున్నాము.

—: కథాభాగము :—

రెండుప్రతులలోను కథాభాగము వసిష్ఠులవారు శ్రీరామచంద్రునకు వక్కాణించునట్లున్నది. కథాసంవిధానముకూడ సమానమే.

శ్రీసీతారాములపట్టాభిషేకసమయమున రామరావణయుద్ధములో పేరెన్నికగన్న వీరులకు సమ్మానము జరుగును. హనుమంతుని పరాక్రమమును శ్రీరాముఁడు గొనియాడును. వసిష్ఠులవారు మధ్యనందుకొని—"ఓ రామా! నీకు హనుమంతుఁడు చేసినయుపకారములకు మేరయేలేదు. మైరావణుని మాయానిద్రయందున్ననీకును దెలియని యొక గొప్ప సాహసకార్యమును హనుమంతుఁడు చేసియున్నాఁడు. ఆకథను చెప్పెదను వినుము." అని యీ విధముగా వసిష్ఠులవారు మైరావణ చరిత్రమును శ్రీరాములవారికి చెప్పునట్లుగా కథ నడచుచున్నది. మైరావణుఁడు తన మిత్రుఁడగు రావణప్రేరితుఁడై రామలక్ష్మణులను హనుమంతుని వాలంపు కోటనుండి మాయావిభీషణవేషధారియై హనుమంతుని మోసగించి యపహరించుట; హనుమంతుఁడు తన తప్పు తెలిసికొన్నవాఁడై పాతాళలంకకు వెళ్ళి మైరావణుని వధించి శ్రీరామలక్ష్మణులను విడిపించి తీసుకొనివచ్చుట మొదలుగాఁగల సంభవములిందు వర్ణితములు.

—: శైలి :—

మాకు దొరికిన రెండు మాతృకలను పరిశీలించి చూడ, ఈరెంటికిని మూలాధారమగు నొకమాతృకయుండెననుట స్పష్టమగుచున్నది. అప్రధాన మాతృకను జూచి వ్రాసిన వ్రాయసకాండ్రసృష్టియే యీరెండుప్రతులని కంఠోక్తిగా చెప్పనగును. తప్పులను దొర్లించుటలో నిద్దఱు వ్రాయసకాండ్రును సరిసమానులై యున్నను, తంజావూరుప్రతి కొంతశుద్ధమై యొప్పుచున్నది. సంగ్రహింపవలసిన చోట వివరించియు, వివరింపవలసినచోట సంగ్రహించియు కథయొక్క నడక యెగుడుదిగుడుగానున్నను, మొత్తముమీఁద సౌలభ్యము, రమ్యత గ్రంథమునందు చాలభాగములందు కననగును. రచన సంస్కృతసమాస భూయిష్టమై ప్రబంధ శైలిననుసరించక పోయినను, వాడుకమాటలతో సొంపారి యున్నది.

మంజరీద్విపదకు చెప్పబడిన ఛందోనియమములను కవి పాటించి యుండ లేదు. కొన్ని చోట్ల ప్రాసయతులను కవి యుపయోగించియున్నాఁడు. "తుద మొదళ్లనుఁబంటి దూఁకు శబ్దంబు — వర్జించి" యను నియమమును నీకవి పాటించనే లేదు. తుదలందు ప్రాసములను గూడ పొందించలేదు. ఈ విధముగా నీమంజరీద్విపదలను కవి స్వేచ్ఛానుసారముగా నీకావ్యమున సాగించియున్నాఁడు. ఈ స్వేచ్ఛావర్తనయందును నొక మాధుర్యమున్నది. ఇదియే మాదృష్టి నాకర్షించినది. స్వేచ్ఛావర్తనమును కోరెడు ఆంధ్రసాహిత్యరమణికిదియొక చిన్నయాభరణమై యుండగలదని మా నమ్మకము.

—: విశిష్టత :—

సాధారణముగా ద్విపదకవిత్వమునకు జనాదరణమెండు. దీనికి "రంగ నాథరామాయణము" యొక్క బహుజనాదరణము ముఖ్యమైన యుదాహరణ ముగా తీసుకొనవచ్చును. ఆంధ్రదేశమందు పల్లెపల్లెలోను జాతీయగీతములు మంజరీద్విపదలలోనే యున్నవి. ఊడుపులలోను, దంపుళ్ళయందును పాడు పాట లన్నియు ద్విపదలలోనేయుండుట మనమెఱిఁగినదే. అనాదిగావచ్చుచున్న దశరా పద్యములు కూడ నీతెగకు చేరియున్నవి. బొబ్బిలియుద్ధము, బాలనాగమ్మకథ, పాముపాట, కుశలాయకము మొదలగు గీతములకున్న ప్రచారము పెద్దపెద్ద ప్రబంధములకుండుటలేదు. మంజరీద్విపదబద్ధమైన విశిష్టకావ్యమిదివరలో నెక్కడను కానరాలేదు. అలోటును బహుదోషభూయిష్టమైనను, ఈ చిన్న

పొత్తము పూర్తి చేయుదునని మాయాశయము. ఈ విషయమునుద్దేశించియే మేమీ మైరావణచరిత్రను ప్రచురించితిమి.

—: పరిష్కరణము :—

మేము గ్రంథాంతరసహాయమున సరిదిద్దినయపపాఠములను ఫుట్ నోట్సులో నిచ్చియున్నాము. కొన్నికొన్నిచోట్లలుప్తమైన భాగములను పూరించుపట్ల, ఆ యా భాగములు బ్రాకెట్లమూలముగా చూపింపఁబడినవి. యతిభంగములు గణ భంగములు సూక్ష్మముగా పరిశీలింపఁబడినవి. అచ్చు పొరపాట్లను తప్పొప్పుల పట్టికలో చూపించితిమి. అట్లుండియు ననేకతప్పులు దొర్లియుండును. కావున పండితులును సహృదయులును ఈమాయుద్యమమును ఆదరింతురుగాక యని ప్రార్థన.

సరస్వతీమహాల్ గ్రంథాలయము,
తంజావూరు. 1950.

పరిష్కర్తలు.

విషయానుక్రమణిక.

శుభమస్తు

అవిఘ్నమస్తు

మైరావణచరిత్ర.

కథాప్రారంభము.

శ్రీ రామచంద్రుఁడాశ్రితవత్సలుండు
కారుణ్యజలనిధి ఘనయశోధనుఁడు
సుజనరక్షకుఁడును సుగుణభూషితుఁడు
నమరారపతిఁ గూల్చి యర్ధితోనపుడు
రాజచిహ్నంబులు రమణతోఁదాల్చి
యంతనయోధ్యకు నతివేగవచ్చి
పరఁగవసిష్ఠుని పదములకెఱఁగి
వలనొప్పఁగైక నివాసంబుఁజొచ్చి
దండప్రణామంబుఁ దగనాచరించి
పిదపసుమిత్రకుఁ బ్రియముతో మ్రొక్కి
మఱివచ్చి కౌసల్యమా[1]ళిగఁజొచ్చి
తనతమ్ముడునుఁ దానుఁ దనపత్ని [2]వేఁగఁ
జనుదేరఁగౌసల్య చర్చించి చూచి
జడలు వల్కలములు చిన్నబోకయునుఁ
దబసివేషంబులఁ దనరారుచున్న
తనతనయునిఁజూచి తలఁపులోనపుడు
వగవునఁ దనభర్త వగవుఁజింతించి

[1] మందిరము. [2] యును.

యున్నట్టి తనతల్లి నూరార్చి పిదపఁ
గోమరొప్పఁదగువారిఁ గుశలంబులడిగి
తనకు మ్రొక్కినఁగని తద్దయు వేడ్క
సీతామహాదేవిఁ జెలఁగిదీవించి
మందిరాభ్యంతర మణివేదియందుఁ
గూర్చుండిరెంతయుఁ గోమరుదీపింప
ఆ విభీషణునకు నగచరులకును
[1]నంగద సుగ్రీవ యాంజనేయులకు
భద్రపీఠంబులఁ బఱఁగఁబెట్టించి
యంత[2]రాముఁడు పరమానంద[3]మంది
భరతశత్రుఘ్నులు [4]భక్తితోఁ గొల్వఁ
గరువు రోగభయముఁ గలుగకెప్పుడును
దనకు వర్ణాశ్రమధర్మముఁగల్గి
పరిపాటిఁదప్పక బహువిధోపాయ
పరిపూర్తిమై భూమిఁబాలింపుచుండె.
నిత్యకల్యాణముల్ నిత్యసంపదలుఁ
గలిగి వేదధ్వనికలితమై యపుడు
నిత్యోత్సవంబుల నెగడునప్పురము.
పరమసంప్రీతితో భానువంశజుఁడు
చెలువొందఁదమ్ములు చేరి కొల్వఁగను
మఱికొన్నిదినముల మనుజేశ్వరుండు
తనరంగ సుముఖుఁడై తరుచరసేనఁ
బనుపంగవలెనని యాత్మలోఁదలఁచి
భరతుని దెసఁజూచి పలికె రాఘవుఁడు.

---

[1]సుగ్రీవుడంగదు సుషేణాదులకును. [2]రఘువుండు. [3]డగుచు [4]బలనిత న

“ కపిసార్వభౌములు ఘనబలోద్దండు
లతులితసాహసులలసి యున్నారు
వలనొప్ప వారి నివాసంబులకును
నతిభక్తితోడుత ననుపంగవలయు
నటుగానఁగొలువుకు నాయిత్తపడుఁడు.”
పరఁగ శత్రుఘ్నునిఁ బనిచె నాక్షణమె
పనిచిన సంప్రీతిఁ బరఁగ నా కపులఁ
గొమరొప్పఁ బిలిపించి కొలువుకూటాన
గంధంబు పన్నీరుఁ గలుపఁగఁ జేసి
దివ్వెలు ముట్టించి దివ్యంబులైన
ముత్యాలముగ్గులు ముద మొప్పఁ బెట్టి
మణిమయదీప్తుల మహిమఁ జెన్నొందు
సమ్ముఖంబునకును సరగఁ దెప్పించి
పఱపించి వేడుక భద్రపీఠంబు
మానుగాఁ బెట్టించి మణివేదియందుఁ
గరమర్థి నవరత్నగద్దె వేయించి
హితుల మంత్రుల పురోహితుల నాశ్రితుల
[1]వరవసిష్ఠాదుల వరుస రప్పించి
కవిబుధపాఠకగాయకాదులను
భరతశత్రుఘ్నులఁ బరఁగ రప్పించి
తెలుఁగొప్ప ఛప్పన్న దేశాధిపతులఁ
దంత్రజ్ఞులను వీరదండనాయకుల
గణనకుమించిన గజ[2]వాహకులను
[3]నతిరథముఖ్య మహారథికులను

[1]పరవసిష్ఠాది మునులరప్పించి. [2]వాహనముల. [3]అతిరథమహారథులాదిసమరథులు.

శ్రీయ మొప్ప నందఱఁబిలిపించిరపుడు.
రంజిల్ల పజ్జను బ్రద్దలువారు
బడవాళ్లు మొదలుగా పరమహర్షమున
[1] రాయభారుల వేడ్క రాజముఖ్యులను
రప్పించికొలు వుండిరా వేళయందు.
అంతలో రఘురాముఁడానందమొంది
చెలువొప్పఁ బన్నీట జలకమ్ములాడి
కస్తూరినామముఁగర మొప్పఁదీర్చి
దివ్యాంబరంబులఁ దెఱఁగొప్పఁగట్టి
యలరు శ్రీపాదాలనందెలుఁ బెట్టి
నూతనంబుగ మొలనూళ్లనమర్చి
కంకణంబులు రత్నఖచితమైనట్టి
బాహుదండంబులఁ బద్మలోచనుఁడు
పథకంబు నురమున బాగుగాఁబెట్టి
రవికోటిదీప్తుల రంజిల్లుచున్న
రత్నకిరీటంబు రవికులోత్తముఁడు
శిరసున ధరియించి చెలువుదీపింప
మదనకోటిప్రభా మహిమఁజెన్నొంది
విప్రులుదీవింప వేదమంత్రముల
[2] నక్షతల్ చల్లిరి యతివేడ్కతోడ.
నగరువెల్వడి వచ్చినరలోకవిభుఁడు
పరఁగంగ మంగళపాటకుల్ పొగడ.
వలనొప్పఁగొలువుకు వచ్చిరాఘవుఁడు
సింహాసనంబునఁ జెలగికూర్చుండి

---

[1] రాయభారులు నియోగులను వేడ్క. [2] అక్షింతలొసంగి చల్లిన.

25147
20-3-13

చెలువొందఁ దమ్ములు చేరికొల్వఁగను
నఖిలలోకారాధ్యుఁ డసురాంతకుండు
నగు సత్యకల్యాణుఁ డమితవిక్రముఁడు
రాఘవుఁ డభినవరాజశేఖరుఁడు
వర్ణాశ్రమంబుల వరుసఁ బాలించి
బహువిధశాస్త్రముల్ పరఁగువిద్యలను
బరికించి సంతోషపూర్ణుఁడఁగుచు
వెలయంగ వానరవీరులఁ జూచి
చిత్త[1] మురంజిల్లఁ జిరునవ్వునగుచు
సంతోషమునఁ గృపా[2] సంరంభమునను
దలఁపున మోహంబు దైవారుచుండ
వలనొప్పఁ బలికె నావాలిమర్దనుఁడు.
"మీరు మహాత్ములు మీరు బల్లిదులు
మీరుచేసిన మేలు మేదినిమీఁద
వెలయంగ[3] రాక్షసవీరులతోఁడ
రావణాదుల నెల్ల రణభూమిఁ జంపి
జానకిఁ జేకొంటి సంతోషమునను.
పరఁగంగఁ (దీర)ని బంధువుల్ మీరు
తగనిక్కడికివచ్చి తడవాయ నింక
మీనివాసములకు మీ రేఁగుడనుచు
సుగ్రీవుఁడాదిగా శూరుల నెల్లఁ
బిలుపించి వేర్వేరఁ బ్రియములఁ జెప్పి
కరమర్థిఁ దగినట్టి కట్నంబులిచ్చి
హనుమంతుఁ గొనియాడి యతనిరప్పించి

1 మంతనముగా. 2 సందటిగొనంగ. 3 నా దనుజ.

కరుణించి వేడ్కతోఁ గౌఁగిటం జేర్చి
యర్ధాసనంబున నాతని నునిచి
వెలయఁగఁ గొలువెల్ల విస్మయం బందఁ
గామరొప్పు మనువంశకులగురుండైన
సంయమీంద్రునిఁ జూచి చయ్యనఁ బలికె.

—:శ్రీరామచంద్రుఁడు హనుమంతుని పరాక్రమమును వర్ణించుట:—

" వరమునిశ్రేష్ట! యీ వాయునందనుఁడు
యెంతవాడనవచ్చు నిం దఱిలోన
హనుమంతుఁ డనఘుఁడు నాత్మబంధుండు
[1]నానరంగఁ జేసిన యుపకారమునకుఁ
[2]ప్రత్యుపకారంబు వశమె చేయంగ,
చెప్పెదనీతండు చేసినలావు
భూసుతఁ గోల్పడి పొలుపొందవచ్చి
పంపానదీతీరప్రాంతంబునందుఁ
[3]గణఁగినాతోడు లక్ష్మణుడుండఁ జూచి
భానుతనూజుండు భయమందుటయును
వలదనివారించి వనచరేశ్వరుఁడు
కడుభక్తిమేమున్నకడ కేఁగుదెంచి
యతనివృత్తాంతము నంతయుఁ జెప్పి
పరఁగ నాతని మాకు బంధుగాఁ జేసి
సీతభూషణములఁ జెలువొందఁ జూపె.

---

[1] వానరవితండు చేసెను. [2] పరంగాగ నెట్టిట్లు. [3] కణంగి లక్ష్మణుండు పై నుండుం జూచి

[1]ఆవాలిమర్దించి యా[2]రవిసూనుఁ
బరఁగఁ గిష్కింధకుఁ బతిగాను జేసి
కపిసేనలన్నియుఁ గరమర్థిఁ గూర్చి
వెరగొప్ప జానకి[3] వెదకఁ బుచ్చుటయు
ముదమొప్ప[4]నావ్రేలిముద్రికఁ గొనుచుఁ
దారాసుతునితోడఁ దరుచర్లతోడ
వెలయుదక్షిణ భూమి వెదుకంగఁ బోయి
యంబుధిఁగడ కేఁగి నుందఅనునిచి
యరయసముద్రంబు నవలీల దాఁటి
తానొక్కరుఁడె పోయి తగలంకఁ జొచ్చి
చొరరానిచోట్లనుఁ జొచ్చిశోధించి
కలయనంతటఁ జూచి కానంగరాక
వడలక[5]దనుజేంద్ర వనములోపలను
జానకిఁబొడగాంచి చతురుఁడై నిలిచి
ముదమొప్ప నావ్రేలి ముద్రికనిచ్చి
వెలయసీతకుఁ దనవృత్తాంతమెల్ల
నెఱుఁగించి మాయున్కి నెఱుఁగించి పిదప
ధరణిజమదిలోని తాపంబు[6] మాపి
యాయింతియిచ్చిన యాన[7] వాలంది
వనితచేనధికపు[8] వరములు వడసి
సంతసంబునఁజని చదురుఁడై మెఱసి
వదలక దనుజేంద్రు వనమెల్లఁ బెఱికి
వనపాలకులఁ జంపి వాయునందనుఁడు

---

1 ఆతనిపగసాధించి. 2 కలినూను. 3 వేడ్క. 4 తనవ్రేలి. 5 యాదనుజ.
6 మాన్పి. 7 బాలంది. 8 బలములు.

నెనయ నగ్రగణ్యుల నేవురఁ జంపి
మహినొప్పు నేడ్గురు మంత్రినందనుల
నరయంగఁ దునుమాడి యక్షయుఁ జంపి
[1]శక్రారితోఁ బోరి చాలనొప్పించి
బ్రహ్మాస్త్రనిహతి[2]కిఁ బద్ధుడై పోయి
యాసభాంతరమున నతనిభర్జించి
వానియాజ్ఞకుఁ దనవాల మొప్పించి
నెరయ లంకాపురి [3]నిగుఱుఁగావించి
తిరుగ జానకి చేత దీవెనలంది
పటుభుజశక్తిమై పశ్చిమద్వార
మున నున్న లంకిణి [4]మొక్కపోఁజేసి
యరుదైన జలనిధి నవలీల దాఁటి
యంగదాదులఁ గూడి యలరుచు వచ్చి
రవినుతునకుఁ దమగా[5]కనుఁ దెలిపి
సీతమాటలుఁ దెల్పి సేమంబుఁ జెప్పి
మగువశిరోమణి మాకు నందించి
వెలయంగ మామది వేదనఁ దీర్చి
తరుచర సేనతోఁ [6]దరలి తావచ్చి
వలనొప్ప నలునిచే వార్ధిఁ గట్టించి
యావిభీషణునకు నభయంబులిచ్చి
వనచర సేనల వార్ధి దాఁటించి
లంకపై విడిపించి లావులు మెఱసి
దనుజాధిపీరులఁ దనవాలతతుల

---

[1]ఇంద్రారి. [2]చేపట్టుబడి. [3]నీఱుగా. [4]నుక్కణగించి. [5]యెఱుగించి.
[6]తగగదలించి.

నరుడుగాఁ జెండాడి యాహవంబునను
వాయుపుత్రుఁడుగాన వాయువుకరణిఁ
దగనన్ని దిక్కులఁ దానయైయుండి
యెచ్చోట [1]నరసిన నచ్చోటఁదానె
యుద్ధంబుఁ జేయంగ నురుభుజబలిమి
నింద్రారిశరహతి వేదనబొంది
కపిసేనలన్నియుఁగలఁగి మూర్ఛిల్లె.
సౌమిత్రియును సేము సహితంబుగాఁగ
నతిదైన్యవృత్తిమై నలయుటఁజూచి
దైవవరంబునఁ దరుచరేశ్వరుఁడు
మూర్ఛనొందడుగాన ముదముదీపింప
వలనొప్ప నాజాంబవంతునిచేత
నలర సంజీవనీయౌషధం బెఱిఁగి
యతివేగమునఁబోయి యౌషధాచలముఁ
బెఱికి చక్కటనిడి పెంపొందఁదెచ్చి
పరఁగంగనందఱి ప్రాణంబులెత్తి
సౌమిత్రిప్రాణంబుఁ జయ్యననెత్తి
కరమర్థినామదికలఁకెల్లఁదీర్చి
యెనయంగ నాప్రాణమెత్తెనత్తరిని
హనుమంతుఁడెంతవాఁడనవచ్చునరయ
నతనిఁ బ్రస్తుతిచేయనెవ్వరి వశము"
అని యిట్లు రాఘవుఁడనిలజుఁబొగడ
వరవసిష్ఠుఁడు రామవసుధీశుకనియె.
"రాజీవదళ[2] నేత్ర! రఘురామచంద్ర!

[1] దగినయచ్చోట. [2] నయన.

సంగ్రామబలభీమ ! జయమనోధామ !
సీతామనోరామ ! శ్రీరామ ! రామ !
కొమరొప్ప హనుమంతుఁ గొనియాడితిపుడు
యిదియు విచిత్రమా యినవంశతిలక !
యరయరాజుల [1]తోడ నాలంబులోనఁ
జంచలింపక లావుసేయంగవచ్చుఁ
బతిపేరుగొని నిల్చి బవరంబులోన
నధికునినైన మూరవలింప వచ్చుఁ
బతిలేకఁ గార్యంబుఁ బరఁగనేకాకి
చింతింపవచ్చునే శ్రీరామచంద్ర !
చెలఁగి మీయెదుటను జేసినలావుఁ
బాగడితి రఘురామభూవర ! నీవు
నరయసీతని లావుకచ్చెరు[2]వొంద
[3]నున్నవారందఱు చిన్నవారిందు
[4]నెన్నఁగ నెక్కువౌ సీతనిలావు
వినవయ్య చెప్పెద విశ్వలోకేశ !
పగలెవ్వఁడైనను బంతంబు మెఱసి
చెలఁగి కయ్యంబులు సేయంగవచ్చు
నాయర్ధరాత్రి మీకైనఁ బోరామి
కీతఁడుఁ దీర్చెఁగా కితరుల తరమె
యూతెఱంగంతయు నర్కజుఁడెఱుఁగు
నిజయోగమునుఁ జేసినే మెఱుంగుదుము''
అనవుఁడు రఘురాముఁడాశ్చర్యమంది

---

[1]ఎదుట. [2]వుదలఁప. [3]వున్నవారందు నిట చన్నవారందు. [4]యెన్న చెప్పంగ నెక్కుండితనిలావు.

ముకుళితహస్తుఁడై ముదముదీపింప
నదియెవ్విధంబటులానతీవలయు
నని ప్రణమిల్లిన నమ్మునీశ్వరుఁడు
రాఘవుదెసఁజూచి రమ్యాత్ముఁడగుచు
వెలయనావనచరవృత్తాంతమెల్లఁ
జెప్పంగ దొణఁగె[1]ను జెవులూరనంత.

—: శ్రీరామునకు హనుమంతుని పరాక్రమమును
వసిష్ఠుడు తెల్పుట :—

పరఁగంగ లంకపై భానుకులేశ !
విడిసి యుద్ధము సేయ వెలయంగ మీరు
[2]పెక్కురక్కసులనుఁ బేర్కొని చంపి
మర్కటసేనలు మలయుచుండఁగను
దనమది బెగడొంది దనుజనాథుండు

రావణుఁడు తన భంగపాటును దలఁచి విచారించుట :—

"పరఁగ శ్రీరాముని బాణాగ్నిచేత
భస్మమైపోయిరి పటుభు[3]జబలులు
[4]అతికాయుఁడును నామహాకాయుఁడరయఁ
గుంభకర్ణాదులు కూలిరి ధరణి
దురములోని రిపులఁద్రోలి నిర్జింపఁ
జాల నాఘనశక్తిఁ[5]జనుదెంచుఘనులు
వాయుతనూజుండు వనచరోత్తములు

---

[1] నాసంయమీశ్వరుడు. [2] పెక్కండ్రు రాక్షసుల. [3] భుజాభటులు. [4] అతికాయుండు మహాకాయుండు. [5] చెన్నొందు.

ఘట్టించి గెలువంగఁ దరముగాదింక;
కడఁగి మహోత్పాతకారణముగఁటఁ
జెలఁగిరాముఁడు తెంపుసేయఁడుగాని
యరుదుగాదివ్యాస్త్ర[1]హస్తుఁడౌనేని
యొక్కటఁదెగ[2]టార్చు నొనరంగనన్ను
నావిభీషణుకోర్కె లన్ని సిద్ధించు
పరఁగఁ గుందిన విని పరులు నవ్వుదురు."

—: రావణుఁడు మైరావణుని రప్పించి మంత్రాలోచనముఁ జేయుట :—

అనిభయంబునుఁ బొంది యాత్మలోపలను
చింతించి తలపోసి చిత్తంబు కలఁగఁ
బరఁగ మాయోపాయబలమునఁ గాని
వీరుల గెల్వంగ వెరవుగాదనుచు
మదిసంతసంబొంది మహిరావణుండు
అధికమాయోపాయుఁడతిసత్త్వధనుఁడు
నాభుజబలిమిగా నమ్మినవాఁడు
పాయనిచెలికాఁడు పరమసాహసుఁడు 180
ఆతనిచేఁగాని [3]యర్కవంశజుల
నరయ గెల్వంగ రాదని నిశ్చయించి
[4]రావణుఁడపుడు మైరావణుఁదలఁచె.
తలఁచినంతట వాఁడు తనమదిలోన
నతిసంభ్రమంబున నానందమొంది
దశకంఠుఁ[5]డిట్లేల దలఁచెనోయనుచు

మందుకొనౌనేని. [2]జూచు. [3]యినకులోత్తముల. [4]రావణుడప్పుడు. [5]డిదియేల

మంత్రిసమేతుఁడై మానుగావచ్చి
దశకంఠుముందఱఁ దడయక నిలిచి
"ఏమి రావణ! నీకు నింతకార్యంబు
పుట్టెను దలఁచితి పొలుపొంద నన్ను?
పంపు మేపనియైనఁ బరఁగఁ జేసెదను
చోరవనీశ్వరుకైనఁ జోపుడుఁ బెడుదు
బ్రహ్మాదిసురలను బట్టి భర్జింతు
నాపోశనముఁ గొందు నంబుధులెల్లఁ
గులపర్వతంబులఁ గుదియించి పెఱికి
తోరంబుగాఁ బెట్టి దొంతులు పేర్తు
ధర నెల్లఁ బిడికిట దర్పించి పట్టి
పొడిపొడిగా సేతుఁ[1] బొంకంబు మెఱసి
నీవేల వెఱచెదు నిఖిలైకవీర!"
అనవుడు దశకంఠుఁ డాత్మ లోనుబ్బి
యతని కౌఁగిటఁ జేర్చి యర్ధాసనమున
నతివేడ్కతో నిల్పి యతిముదం బెసఁగఁ
దనపూర్వకథ నెల్లఁ దగఁ జెప్పఁదొడఁగె.
"విను మహిరావణ! విశ్వలోకమున
రఘువంశతిలకులు రామలక్ష్మణులు
తమతండ్రిపనుపున దండకాటవిని
చెలఁగి తపోవృత్తి[2] చేనొప్పుచుండఁ
[3] జెన్నొంద నొకనాఁడు చెల్లి శూర్పణఖ
వారల మదిఁ గోరి వచ్చినఁ బిదప
రాముఁడు సౌమిత్రి నలవేడ్కఁ జూచి

[1] ఛీరంబు. [2] జెరియింపుచుండ. [3] వొకనాఁడు శూర్పనివి యుల్లాసియగుచు.

ఎందుండివచ్చెనో యీ[1] మోహనాంగి
శిక్షింపమనవుఁడు చెలఁగియాక్షణమె
ముక్కులుఁ జెవులును మొందుగాఁగొట్టి
ఖండించి పంపిన ఖరుఁడు కోపించి
దండెత్తి పోయిన దర్పంబు మెఱసి
దూషణత్రిశిరులతో వారిఁజంప
(బంగరులేడిగాఁ బంపిమారీచు)
[2]బంధుమర్దకులనుఁ బడతితోఁజీల్చి
[3]జనకతనూజనా చపల లోచనను
జెఱఁబెట్టి తెచ్చితిఁ [4]జెడ్డకోపమున
(నినకులోత్తములంతనీవార్త నెఱఁగి)
వానరసేనతో వార్ధిఁగట్టించి
యీలంకపై విడిసి యిట్టిరాక్షసులఁ
బెక్కండ్రఁజంపిరి పృథివికంపింప
బలియురు పెక్కండ్రు పడిరి భూస్థలిని
[5]పటు విభీషణుఁడంతఁ బగవారిఁగూడె.
అటుగాన నీప్రాపునర్థించియేను
చలమునవాపగసాధింపవచ్చు
నని నిశ్చయం[6]బంది యాత్మలోనుబ్బి
నినుదలఁచితి నేను నిఖిలైకవీర!"
అనమహిరావణుఁ డాత్మలోపలను
గనుఁగొని పల్కె నిష్కపట భాషలను

---

[1]మోహశాలి. [2]బందుమర్దకుగా బలినిచి మారీచు. [3]తో లంగక జానకి తోడ్కొని దెచ్చి. [4]చెటుల. [5]పరఁగ విభీషణుడంత. [6]యించితను.

—: మైరావణుఁడు దశకంఠునకు బుద్ధి చెప్పుట :—

"వినవయ్య రావణ! వీరపుంగవుఁడ!
యిదియేల యెఱుఁగవే యిట్టికార్యంబుఁ
జేయఁగనుచితమే చింతించి చూడఁ
బరభామఁ దెచ్చుట పంతమే నీకు
సకలశాస్త్రంబుల సకలధర్మముల
(నెఱిఁగిన వాఁడవు యేమందు నిన్ను)
పరసతిపై దృష్టి పాపకర్మంబు
[1]తగఁబరసతిఁగూడఁదలఁచినవాఁడు
పొలుపొందగా భువి పురుషార్థముండు.
వెఱ్ఱివాఁడైనను పీఱిఁడియైన
బంద[2]యైయున్నను బాపాత్ముఁడైన
బుద్ధిహీనుండైన భువనంబులోనఁ
జెలువొందఁడనవాఁడు చెప్పినబుద్ధి
వినవలెనటుగాక వినకుండెనేని
యొనరంగ దానికి నుత్తరంబిచ్చి
పరగంగఁ బ్రియములుఁ బలుకుదుగాని
తనవారి విడుతురా తగబుద్ధిమాలి
పొలుపొందఁదరువునఁ బుట్టినశాఖ
పరగంగఁదరువునుఁ బాసి పోయినను
[3]గదికుఠారంబుతో నలరంగఁజేరి
పడపడి తరువులఁ బట్టిచెండాడుఁ
దద్గతిఁదలఁపవు ధనుజాధినాథ!

హించి పరసతి ముగిగూఁడదలచు. [2]వాండైనను. గొనకొనియవికుటారం
కూడి.

తననెనరొరునిచేఁదగఁగోలుపోయి
జయముఁగోరెఁడువాఁడు చపలుఁడుగాఁడె
అటుగానపౌలస్త్య! యావిభీషణుని
విడిచినప్పుడే నీవు పిఱికివైతి
కాదె; నీవెఱుఁగని కార్యంబుగలదె''
అని నీతివాక్యంబులతనికిఁజెప్పి
పంక్తికంధరుఁజూచి పదపడి యనియె
''కడచినకార్యంబుఁ గలవెతలపోయ
బుద్ధిచెప్పితిగాని భువనైకవీర !
యిదెకొనిపోయెద నినకులోత్తములఁ
బరగంగ నాయట్టి బంధుఁడుకలుగఁ
దలఁకనేటికి నీవు దశకంధరుండ !
యేమరకుండుమీ'' యనిసాగిపోయె.
అంతలో నీవార్తలంతయుఁ దెలిసి
యావిభీషణుపత్నియైన యాసరమ
పరఁగఁగ నొయ్యనఁ బన్నరులచేతఁ
బొలుపొంద నీవార్త పుత్తేరనచట
విని విభీషణుఁడతివిస్మయంబునను
దనమదిలోన నెంతయు బెగడొంది
యతిసంభ్రమంబున నర్కజుఁజూచి

—:విభీషణుఁడు సుగ్రీవునకు మైరావణుని మాయలఁదెలిపి హెచ్చరించుట :—

''వినవయ్య సుగ్రీవ! వీరపుంగవుడ!
యిదియొక్క యుత్పాత మిప్పుడుపుట్టె

మహిరావణుండను మనుజాశనుండు
దశకంఠుపనుపున ధరణీశ్వరులను
మునుకొని పాతాళమునఁ గొనిపోవ
నాతఁడు పసిబూని నల్లేఁగినాఁడు
వానిఁగానఁగరాదు వనజానకైన
మాయల మతముల మంత్రయంత్రముల
నధికుఁడాతని గెల్వ హరిహరాదులకుఁ
దరముగాదటుగాన ధరణీశ్వరులను
గావఁగలేనయ్య కపికులోత్తముఁడ!
చెలువొంద వనచరసేనలనెల్ల
వెలయంగ దగ్గఱ [1]విడియంగఁజేసి
యరుగుము నీవింక నన్నిదిక్కులకు"

—:సుగ్రీవుడు హనుమదాదులఁబిలిచి
మైరావణునిగుఱించి చెప్పుట:—

అనవుండు సుగ్రీవుఁడతిసంభ్రమమున
హనుమంతు మొదలుగా నందఱంబిలిచి
"యీవార్త వింటిరె! యిందఱు మీరు
కరమర్థి రాజులఁగావంగవలయు"
అనవుండు కపివీరులవుగాక యనుచుఁ
బోయి యనిలజుని బుద్ధినూహింప
[2]నంజనాసుతుఁడంత నటకేఁగుదెంచి

---

[1]విడుపుమని చెప్పి. [2]చెటవొంద వానరసేనల నెల్ల.

—:హనుమంతుఁడు వాలంపుఁగోట నేర్పఱచి
రామలక్ష్మణులఁ గాచుట:—

కోమరొప్ప వాలంబుఁ గోటగాఁదీర్చి
పాతాళమునఁగొంత ప్రబలంబుగాఁగ
మింటికినెగయించి మిన్ను ముట్టించి
వజ్రపంజరముగావడిఁ జుట్టుముట్టఁ
(జెలువొంద వానరసేనలప్పుడును)
నత్యంత శూరులై యందుండిరంత.

—:మైరావణుడు తన పత్నితో రామలక్ష్మణులఁ
గాళికి బలియిత్తునని పల్కుట:—

మరిసంభ్రమంబున మహిరావణుండు
శశికంతుపనిభూని తనపురి కేఁగి
తననివాసముఁజొచ్చి తనపత్నిఁబిలిచి
పౌలస్త్యపగతుల భానువంశజులఁ
బరఁగంగఁగొనివచ్చి భద్రకాళికిని
బలియిత్తునేఁడు నాపంతంబు మెఱయఁ
గొమరొప్ప నీవింట గృహదేవతలను
నర్చింపు మనవుఁడు నతిభీతిఁబొంది
మాతంగి చలియించి మహిరావణేశుఁ
గనుఁగొని పలికె [1] గద్గదకంఠి యవుడు

—:మాతంగి మైరావణునకు హితమును జెప్పుట:—

ఇదిమేమి రావణ! యీవిచారంబు

[1] నాగకంఠియగుచు.

చింతింపఁ దగునయ్య చల్లబోనేఁడు
పనిలేని పనినీకుఁ బగ యేటికయ్య
ఒరుఁబగ నీమీఁద నూహించుకొనుట
బుద్ధియెరాజ్యంబుఁ బోనాడుకొనుట
నీతివిరోధంబు నిఖిలంబులోనఁ
జెప్పెద వినవయ్య శ్రీరాఘవుండు
పరఁగ రావణుఁ [1] బాధఁబడలేక వేగ
[2] మురహరితోసురల్ మొఱఁబెట్టుకొన్న
కారణవశమునఁ గౌసల్య [3] యందుఁ
బుట్టినాఁడనుజులఁ బోకార్చుకొఱకు
నటుగాన నరుఁడుగాఁడతఁడు శ్రీవరుఁడు,
పిన్నప్రాయమునాఁడు పెర్మిఁగౌశికుఁడు
యాగసంరక్షకై యర్థించుటయును
[4] ననుజులక్ష్మణునితో నటఁగూడి వేడ్కఁ
తనతండ్రి పనుపునఁదగ మునీశ్వరుని
పనిపూని యటుబోయి పంతంబు మెఱయఁ
బరఁగ సుబాహుని భస్మంబుచేసి
తాటకిఁదెగటార్చి తడయ [5] క వేగ
మారీచుఁ [6] బోద్రోలి మహిమ చెన్నొంద
యొసఁగంగ మునివరు యాగంబుఁగాచె
[7] సకలదనుజులనుఁ జావంగఁగొట్టి
దివ్యబాణంబులఁ దెలిఁగొప్పవడసి
వలనొప్ప నామునివరునితోఁగూడి

---

1 జేతిబాధలకుగాక. 2 ముదమున త్రిదశులు. 3 వలన. 4 లక్ష్మణసహితుఁడై రాజల్లు వేడ్క. 5 కాతుణము. 6 పొదలి. 7 సకలదనుజుల ద్రుంపచాలినయట్టి.

చనుచు గౌతమపత్నిశాపంబు మాన్పి
జనకునియింటికి సరగునఁబోయి
త్రిపురసంహారువిల్లుఁ దెగువమై విఱచి
వైదేహిఁజేకొని వచ్చియుద్ధతిని
పరశురాముని బాహుబలము నిర్జించి
వచ్చియయోధ్యలో వసియించినాఁడు,
తొలి[1]మత్స్యరూపుఁడై తోయధిఁజొచ్చి
వేదచోరకుఁబట్టి విదలించినాఁడు,
అమృతంబు కొఱకునై యసురులు సురలు
(మందరాద్రినిఁగొని మథియింపనపుడు)
అంబుధి వెఱువంగ [2]నద్రిక్రుంగినను
కూర్మావతారుఁడై కొలఁదెన్నరాని
[3]మందరగిరి మోసిన మధుసూదనుఁడు,
జగములన్నియుఁ బట్టి చాపగాఁజుట్టి
కొనిపోయి పాతాళగుహఁజొచ్చినట్టి
దనుజుని వరహావతారుఁడై త్రుంచి
భూమిఁదెచ్చినయట్టి పురుషోత్తముండు,
కోపించి కంబానఁగొమరొప్ప వెడల
నరసింహుఁడై వానినఖములఁజీరి
ప్రహ్లాదుఁగాచిన పరమాత్ముఁడితఁడు,
వామనుండై పూని వసుమతిఁగొనుచుఁ
బాతాళమునబలిఁ బడఁద్రోచినాఁడు,
జన్నిగట్టులరాజు జమదగ్నియందు

---

[1]మతస్యయతి. [2]అవని. [3]మహియెల్ల. [4]విప్రులకై పూనిజమదగ్ని........,
[5]బిచ్చెటి.

రాముఁడై జనియించి రాజులనెల్లఁ
బట్టిచెండాడిన భక్తవత్సలుఁడు,
త్రిదశులభయమెల్లఁ దీర్చుటకొఱకు
రాముఁడై జనియించె రఘువంశమునను,
ఇట్టిరాముని దేవి నెఱుఁగక తెచ్చి
ముదమునఁ ద్రిదశారి మురియుచున్నాఁడు
ముట్టిన మాత్రాన మునిఁగించునతనిఁ
[1]బోరునకీడ్చుట పొసఁగునే నీకు
వారలఁ దెసఁబోకు వలదు రావణుఁడ !
యీరాజ్యభోగంబు లిట్టిసంపదల
నీధర నేలుచు నిట్టి సౌభాగ్య
మనుభవించుట లెస్స యవినీతిమాను
నీతండ్రిపగఁగాదు నీపగఁగాదు
తలపోయనిదియును ధర్మ బుఁగాదు.''
[2]అనియిట్లు బలుకంగ నాసతి యవుడు

—: మాతంగిమాటలకు మైరావణుఁడు బదులు చెప్పుట :—

(మైరావణుఁడనియె మాతంగిఁజూచి)
''నీవు చెప్పినబుద్ధి నేవిటినేని
పరలోకదూరంబు భావించిచూడ
నాదశకంధరుఁడాపదఁ బొంది
యక్కఱపడిపంప నాపనిఁబూని
మానిన జగములో మగువరో ! నగరె
వెంత్రైనఁజనవారి కెడలినచోట

[1]బోడికట్టుజూడవు చిత్తనేమిటు. [2]ఆమాట యుంగలికి మైరావణుండనెను.

బ్రహ్మరుద్రాదులపై నైనఁబూని
వగనిర్వహింపుట వంతంబుగాక
యింతి ! నీమాటకు నేమానియుంట
మానుగా జగములో మగపాడిగాదు
వెలయంగవీరుఁడో వీరభద్రుండో
యేలచింతించెద వీమానవులకు
నటుఁబోయి తెచ్చెద''నని వీడుకొలిపి

—:మైరావణుఁడు తన యిద్దఱు మంత్రులతో రామలక్ష్మణులనుఁ దెచ్చుటకు బయలుదేరుట:—

తనమంత్రులగువారిఁ దనరనిద్దఱిని
ఘటికసూదిముఖులఁ గర మొప్పఁజూచి
తెఱఁగొప్ప రాజులఁ దెత్తుముగాన
నాయత్తపడుడని యటువీడుకొలిపి
చౌషష్టివిద్యలఁజతురుండుగాన
నాయత్తపడఁజూచె నపుడు రావణుఁడు
కలనిగారులబొంది కప్పరొయ్యయును
గాలిచీరయు నీలికాళయునమర
వలనొప్పభూతియు వాయుబంధనముఁ
గనుగట్టు భూకట్టు కాపువిభూతి
యుద్వేషణంబును నుత్కర్షణంబు
మోహనభస్మంబు మొదలైనయట్టి
మందులువసియించి మానుగావెట్టి 240
మంత్రిసమేతుఁడై మైరావణుండు
లంకకు పాతాళలంకకు నొక్క

వనజనాళముతోడ వాటమైయున్న
యామార్గమున నాతఁడతివేగఁగదలి
వచ్చియానాళంబు వాకిటన్నిలిచి
నెలకొని యొకతరునీడఁగూర్చుండి
చెలువొంద నరసేనలన్నియుఁ జూచి
సొంపార ఘటికునిఁజూచి యిట్లనియె.

—: ఘటికుని రామలక్ష్మణులవృత్తాంతమరసి రమ్మని
మైరావణుఁడు పంపుట :—

" తరుచరసేనలోఁ దడయక చొచ్చి
సన్నిధానముఁజూచి సర్వంబునరసి
యొనరంగ రాజులు నున్న చోటెఱిఁగి
వేవేఁగరమ్మని వీడుకొల్పినను
గొమరొప్పఁబనిబూని ఘటికుండుఁబోయి
కొమరొప్ప నాసేనఁ దిరిగిరాఁజూచి
యంజనీసుతువాల మాకృతిఁజూచి
కర మొప్పవాలంబుఁ గదలించిచూచి
యలవిగానక మెగసి యాకాశమునకు
నటఁజనరాకున్ననతఁడేఁగుదెంచి
యవివిన్నపముసేయ నతనితోననియె.
" వలనొప్ప హనుమంతు వాలంపుకోట
నొప్పుగా దృఢశాలి యొప్పారఁజూచి
చంద్రసూర్యులకును సాధింపరాదు
యతిశయమైనట్టి యావాలమహిమ
నేమని చెప్పుదు నెన్నఁడుఁజూచి

మొఱుఁగము రావణ! ఈభువియందుఁ
జెలఁగి వానరవీర సేనలకెల్లఁ
దనవాలమల్లార్చి తగఁగోటసేసి
భూమికి మింటికిఁ బోరామిఁజేసి
హనుమంతుఁడెంతయు నలవాయుదేవుఁ
గరణి విజృంభించి కాచుచున్నాఁడు.
అటుగాన భేదింప నజానకునైన
కొలఁదిగాదన'' వాఁడు కోపించిచూచి,

—: మైరావణుఁడు ఘటికునికి రోషము వుట్టునట్లు నొవ్వనాడుట :—

పొలుపొందఁబగవానిఁ బొగడెదు వాఁడు
యేపాటిశూరుఁడౌనిల మీఁదనతనిఁ
గరమర్థినాముందు ఘనముగాఁజేసి
పగవానిపొగడెదు పందవుగాన
మగపాటి పోకార్చి మానంబుఁదూలి
భీతిల్లి వెసఁ జెడిప్రేలమగాక
యిట్టిమాటలు శూరులేల పల్కుదురు
సూరులకిట్లేల చొప్పడునయ్యా
కొమరొప్ప మాప్రాపుఁ గోరినవెనుక
పందమాటలు మగపాటియేనీకు''
అనియిట్లు ఘటికుని నాడుటఁజూచి
సూదిముఖుండంత శూరుఁడై పలికె,
"వలదుమైరావణ! వనచరసేన
యేగతి నున్నదోయిట్లాడనేల

ఘటికుని నూరక కారింపనేల
వలనొప్పనేఁ బోయివచ్చెదఁజూచి ''
అనవుండు రావణుండత్యుగ్రగతిని
ముదమొప్పఁగా సూదిముఖు దెసఁజూచి
'' వానరసేనెంత వాయుజుండెంత
అదియంతనూరకె యడలుచున్నారు
మదిలోన వెలుఁగని మంగలముఁజూచి
పెనుపొండశునకంబు బెదరినయట్లు
ఘటికునిమాటకుఁ గిలఁగెదవీవు ''

—: సూదిముఖుని డంభోక్తులు :—

[1]అనగ సూదిముఖుఁ డత్యంతగర్వమున
బలువడిదర్పించి బాహాప్పళించి
'' వినవయ్య రావణ! వీరపుంగవుడ!
వలినొప్పనెఱుఁగవా నా బాహుబలము
దివిజులనందఱఁ దెగటార్చినాఁడ
నమరలోకంబెల్ల నల్లాడఁజేసి
యమరేంద్రునర కాల [2]నణఁచినవాఁడ
నొనరనంబుధులెల్ల నొకచేతఁజల్లి
మత్స్యకూర్మంబుల మాల్లాడినాఁడ
కుధరంబులేదును గుదగ్రుచ్చి మేన
వనమాలపేరుగావడిఁ బేర్చిదాల్చి
యానందలీలల నాడెదువాఁడ
గానని [3]నిప్పుడు మాఱుగలదెనాకీర్తిఁ

అనవుండు సూదిముఖుండతిగర్వమునను. [2] నాఁడిన. [3] యిప్పటు.

బరికించిచూడుము పవనజువలన
నాభయంబునులేక యతనివాలంబు
నవలీలగాఁగ నేనదరంటఁ బొడిచి
రయమునఁజెండాడి రాజులఁదెత్తుఁ
గాదేని మరి నేలఁ గన్నంబువెట్టి
యెఱుఁగకుండఁగఁజొచ్చి యినకులోత్తముల
నెఱయంగఁ గొనివచ్చి నిన్ను మెప్పింతు''
అనిభీకరములాడి యతఁడంతఁగదలె.

—: సూదిముఖుఁడు వాలంపుకోటదరిఁజేరుట :—

కొమరొప్పవాలంపు కోటకుఁజేరి
యతిభయంకరమైన యాకోటఁజూచి
దాఁటిపోరాదని తనలోనవగచి
బయలుఁబొడిచినను బాహ్యమౌననుచు 280
నేలఁగన్నముఁబెట్టి నెఱివిచారించి
యరువదియోజనాలటఁ గ్రిందఁద్రవ్వి
పొలుపొందముక్కునఁ బొడిచెనాక్షణమె.

—: సూదిముఖుఁడు తన ముక్కును బోగొట్టుకొని మైరావణునితో మొఱపెట్టుకొనుట :—

పటుకున వాలంబు పొటుకునఁదాఁక
ముక్కువిరిగినవాఁడు మొఱవెట్టుకొనుచు
సురసుర స్రుక్కుచు సొంపెల్లఁబొలిసి
నెత్తురుగారంగ నేలవ్రాలుచునుఁ
బొలుపొందనానరభోజకు నెదుర

నిలిచిన నాతండు నివ్వెరగంది
చూచిమైరావణు సూదిముఖుతోడ
యిదియేమిచిత్రమో యిట్టికార్యంబుఁ
జెప్పు[1] మెట్లన్ననుఁ జేరియంతయును
సొంపారవలికె నాసూదిముఖుండు
"నెఱిఘటికునిమాట నిక్కంబు దేవ!
కోటదగ్గఱపోయి కొమరొప్పఁజూచి
[2]వడినెక్కఁబోయిన వజ్ర పంజరము
(నంబరమునదాఁటి నలవిగాకున్నఁ)
(గరమర్థితోనేలఁ గన్నంబువెట్టి)
(వరగతోడుత నఱువది యోజనములు)
త్రవ్వియాక్రిందట దర్పంబుమెఱసి
ముక్కునఁబొడిచిన ముడమొప్పవాయు
పుత్రువాలముతాకి పోయెనాముక్కు."
అనవిని రావణుండతివిస్మయమున
ఘూర్ణిల్లుముఖమునఁ గోపంబులెసఁగఁ
జింతించిచెక్కిటఁ జెయిఁజేర్చివాఁడు,

—: మైరావణుఁడుపాయాంతరములనాలోచించుట :—

ఏయుపాయంబుల నినకులోత్తములఁ
గొనిపోదునని మరికొంతచింతించి;
ఇదియేలఁగైకొంటిఁ నీదశకంఠుఁ
బనియేలఁగైకొంటిఁ బవననందనుని
నేగతినణఁగింతు నేమిసేయుదును"

---

[1] యేర్పడునన్న. [2] వడినెక్కనలవిగాదావజ్రపంజరము.

అనియిట్లు చింతించి యసురవల్లభుఁడు
తనమదిలోపలఁ దల్చె నొకమాయ.

—: మైరావణుఁడు విభీషణుని యాకారంబునుదాల్చి కోటవద్దకుఁజనుట :—

అరయ వారలఁబంపి యావిభీషణుని
యాకారమెంతయు నలవడఁదాల్చి
[1]యందఱభేదింతు నవలీలగానుఁ
[2]దక్కనదార్ల సాధ్యంబుగాదిపుడు
అనిబుద్ధిలోపల నటసంతసిల్లి
కపటవేషంబునఁ గరువలిసుతునిఁ
జేరంగఁజనుదెంచి చెలిమి[3]యొనర్చి
యత్యంతనియతితో ననెనొక్కమాట.

—: మైరావణుఁడు హనుమంతుని మోసగించుట :—

"రావయ్యపవనజ! రమ్యచారిత్ర!
అలరావణునిచేత నవమానమంది
లంకవెల్వడి వచ్చిరాఘవేశ్వరుని
శరణువేడిన వనచరులెల్లఁగూడి
యితనిఁగావఁగ నేరదితఁడురాక్షసుఁడు
వలదన్న, నావేళ వాయుతనూజ!
అభయమిప్పించిన యాత్మబంధుఁడవు
ఉపకారమునకుఁ బ్రత్యుపకారమేది
సేయంగఁదలఁచిన సృష్టిలోపలను

1 భేదపుట్టింతు నొండ్వకటసేన. 2 తక్కనదాన గానసాధ్యంబు.... 3 వెనరించి.

భాగ్యవంతుండని పలుకు[1]టఁజేత
నొనరంగఁజేసిన యుపకారమునకు
నెలమిఁబ్రత్యుపకారమేఁజేయఁగంటిఁ
దనరనేఁటుగాన ధన్యుండనైతి
వెలయంగనామాట [2]వినవయ్యనీవు
ఒనరంగనెగ్గుగా నూహింపవలదు
[3]నీయెడబొంకను నిజమైనమాట,
ఎడరైనకార్యంబు నెఱిఁగింపకున్న
బంధుఁడు[4]వాఁడౌనె పగవాఁడుగాని
యీమహాకార్యంబు నెఱిఁగింపరాదు
కానఁజెప్పెద నొక్కకార్యంబు వినుము
నిన్నుఁ బిలుపించి నాడిన కులోత్తముఁడు
యేమికార్యమునకో యెఱుఁగముకాని
రామసౌమిత్రులు రాజులుగాన
నవుగాములెఱుఁగక యాడుచుండుదురు
నిర్మలజ్ఞానివి నీయట్టివాఁడ
[5]దగునె కొండెములాడ ధర్మాత్మ నిన్ను
అనియిట్లునీయెడ నాడిన మాట
విందురు యవుగామి వివరంబులేక
కానరాజులకును గలదె ధర్మంబు
తుదనీవొకఘడియ తోఁగఁగిఁజాలు
నేఁబోయియాపని యిట్లుగాదనుచు
భానువంశజులకుఁ బరగంగఁజెప్పి

---

[1]దురుగాన. [2]వినవలెనేని. [3]నియ్యెడబొంగకకనిజమునుగల్ల. [4]గాండరండు.
[5]తనరకొండెమునకుధర్మరాజుండు.

మొనసినిఁ ప్పిరంచి మేలుఁగైకొందు."
అనవుఁడా హనుమంతుఁడాశ్చర్యమంది

—: హనుమంతుఁడు మైరావణుని వార్తలనువిని చింతించు

యిదియేమిరాజులి [1]ల్లేలపంపుదురు
తలఁప నీకార్యంబుఁ దగవిభీషణుఁడు
నా కేలయెఱుఁగించు నరనాథవరులు
యేమిచింతించిరో యెల్లెఱుఁగవచ్చు
[2]కానిమాటలుఁజెప్పఁ గాదణంబేమి."
అనియిట్లుచింతించి యాత్మలోపలనుఁ
బవనతనూజుండు భయమునునొంది
తలవాలమప్పుడు తగనుజ్జగించి
కొనివచ్చియొకకొల్వు కూటంబుఁజొచ్చి
మదిలోన బెగడుచు మారుతాత్మజుఁడు
పరఁగంగ నాతపఃఫలమునెట్టిదియో
కాకరాజులకు నేగతిపుట్టగలదో
వినరానిమాటలు [3]వినివిస్మయమున
నూర కేపోరాదు యుర్విలోపలను
నీయభియోగంబు యేలసిద్ధించె"
అనియిట్లుమదిలోన నతిభీతిఁబొంది
తలపోయుచుండె నాతరుచరేశ్వరుఁడు

—: మైరావణుఁడు మాయాబలముచే దాశరథుల నపహరిం-

అంత మైరావణుండానందమొంది

---

[1] ల్లెల్ల పని........దురు. [2] (యనియొని తనికి నాకిరంబు......చెప్ప కా
[3] యాలవినివిస్మయొరుగ.

తనపని సిద్ధించెఁ దడ వేటికనుచుఁ
గడఁగి రాజులయున్న కడకేఁగుదెంచి
యాపథయుక్తుఁడై యల్లంతనున్న
సౌమిత్రిఁ బొడగాంచి చతురుఁడై యపుడు
దవ్వులనిలుచుండి తనమాయ మెఱసి
దృష్టిబంధనములఁ దెఱఁగొప్పఁగట్టి
తనబంధనంబునఁ దానుబంధనముఁ
గదలకుండగఁగట్టి కాకుస్థకులుల
మదినొక్కవాకట్టు మంత్రయంత్రముల
ప్రాణబంధంబునఁ బరగనిద్దఱనుఁ
దరలకుంటఁగఁగట్టి తదనంతరంబు
నరయంగఁదనచేతికనువుగాఁ జేసి
మఱియునచ్చోటన మంత్రణముచేసి
కరమర్థిసేనలో గలభఁబుట్టించి
యెనయంగరాజుల నెత్తుకఁబోయి
వనజనాళముఁజొచ్చి వలనొప్పనిలిచి
జలచరనుతుతోడ జయమనిచెప్పి
చలమునజలనిధి సాధించిపోయి
కడఁగిలంకాపురిఁ గరమర్థిఁజొచ్చి
మహినొప్పనొకయుక్కు మందసంబుననుఁ
జక్కగారాజుల జతనంబుఁ జేసి
కొమరొప్పఁబాతాళగుహలోనుద్దాఁచి
తననివాసముఁజొచ్చి తద్దయునుండె.
“సేననునసుడించి చింతింపకట్లు
హనుమంతుఁడెటుఁబోయె నని విచారించి
యలరదిక్కులనెల్ల యార్వలివియేమి

యీ మొనలిదియేమి యీమూకలేమి ”
అనుచుసుగ్రీవుండు నాశ్చర్యమందె.
అనయంబు పవనుజుండా రవంబులను
వినిమనంబున మహావిస్మయంబంది

—: హనుమంతుఁడు రాజులఁగానక చింతించుట ;
సుగ్రీవుఁడు హనుమంతుని మందలించుట :—

“ కపటరక్కసుండేమి కార్యంబుచేసె
నేనేలఁదొలఁగితి నేగతిమాలి ”
అనిభయంబుననొంది యాందోళపడుచు
మెల్లననేతేర; మిహిరనందనుఁడు
హనుమంతుఁబొడఁగని యతివేగవచ్చి
“ తగునయ్య! యిదియేమి తరుచరనాథ!
యెందుఁబోయితివిటు నిదినీకుఁదగునె
కటకటా! ధర్మమే! కరువలితనయ!
బుద్ధినిమఱసించి భూవల్లభులనుఁ
గొనిపోయనోగాక కుటిలదానవుఁడు
వెలయనీపాటిల్ల వ్యర్థంబుగాదె
రావయ్యపోదము రాజులకడకు.”
అనుచుసుగ్రీవుండు నంజనీసుతుఁడు
మాటలాడుచు రాజమార్గంబుఁజేరి
పొలుపొందరాజుల పోకడఁజూచి
రవిసుతుడెంతయు రభసంబుతోడ
వాకెత్తియేడ్వంగ వాయునందనుఁడు

—:హనుమంతుఁడు కోపముచే విభీషణునిపై నాగ్రహపడుట :—

కోపంబు వగవును గోరి[1] పెంపొంద
నావిభీషణుఁబట్టి యుదరంట వేసి
[2]వాలంబు మెడఁగట్టి వసుమతిమీఁద
నడఁచి[3] చంపెదననుచు న్నాగ్రహం[4]బొంద

—: సుగ్రీవుఁడు హనుమంతుని శాంతింపఁ జేయుట :—

వాలి[5]యనుజుఁడంత వడినందుఁ జొచ్చి
యుందఱు వెరఁగంద, హనుమంతుఁ జూచి
యనిలతనూభవ ! [6]ఆగ్రహంబునను
నీనిఁజంపఁగఁ బూననితఁడేమి చేసెఁ
బెనుపొందనీవర్థిఁ బెంచిన చెట్టు
విఱిచివేయఁగ నీకు విహితమే చెపుమ
తనర నీ వెఱుఁగని ధర్మంబుగలదె
[7]అవనిలో నీకిది యుపకీర్తిగాదె
[8]తప్పనుఁదెలియకఁ దగునె యిటుసేయ"
అనహనుమంతుఁడు [9]యుర్కజుఁజూచి

—: హనుమంతుఁడు విభీషణునిఁ బలు తెఱంగుల నిందించుట :—

" లంక వెల్వడివచ్చి రాఘవేశ్వరుని
(శరణు వేడుచు వీఁడు సైన్యంబుఁగూడె)
వీని నమ్మఁగరాదు విడువుమీమాట ;
దనరంగ[10] నేఁడిట్లుదార్కొనవచ్చె

---

[1] పెనంగొనంగ. [2] వాలమున. [3] చెప్పద. [4] బునను, [5] తనూజుండు. [6] ఆగ్రహమాను. యిలలోనని రెడ్డి. [8] తప్పశాయనియాజ్ఞ. [9] అంగదు. [10] నెటిదిదార్కొన వచ్చు.

నాఁడునువీనికై నరనాథువరులఁ
బలుమాఱు వేఁడిన బలమెల్ల నాకు
నన్నియుఁదలకూడె నపకారమునకు
[1]దోషకారియుఁగొన్ని దుర్భాషలాడి
మిథ్యాపవాదంబు మేదినీశ్వరుల
[2]తలఁడడవుచుఁగొన్ని తగనాకుఁజెప్పి
బంధుకృత్యంబున భయముఁబుట్టించి
యుండకపొమ్మని యుక్తులుఁజెప్పి
కోమరొప్ప వాలంబు కోట[3]దింపించి
[4]నేఁదొలఁగఁగఁజూచి నీతికిఁబాసి
పగవారిఁగూడిన పాపకర్ముండు
రాణివాసద్రోహి రావణానుజుఁడు
కానఁజంపెద వీనిఁగరుణఁజేవిడిచి."

—:సుగ్రీవుఁడు విభీషణుని న్యాయవర్తనమును దెలియఁజెప్పుట:—

అనిన సుగ్రీవుండు హనుమంతుతోడఁ
"దనబ్రదుకుకోఱకుఁ దనవారిఁ బాసి
[5]సరగునరాజుల శరణనిచొచ్చి
మర్మములెఱిఁగించి మహియెల్ల నేలుఁగఁ
[6]గూర్మిమనజయముఁ గోరెడువాఁడు
తలఁచు నేద్రోహంబుఁ దలపోసిచూడ
[7]యెఱిఁగియుఁజేసిన నిందేలయుండు
నటుగాన వృత్తాంత మడిగెదనతని"
ననుచు దగ్గఱవచ్చి యావిభీషణుని

---

[1]అపకారమరికొన్ని దుర్భాషలాడి. [2]తలదవిడ్డోక. [3]దిపించి. [4]నెనుతొలంగగ.
[5]చెలువొంద. [6]గొమరొప్ప. [7]యొరుగక.

గనుఁగొని పలికె నాకపికులోత్తముఁడు

—: సుగ్రీవుడు విభీషణునివలన మైరావణుని
మాయల నెఱుంగుట :—

"ఎఱుఁగ రాక్షసమాయ నెఱుఁగుదువీవు
మారుతియాడిన మాటలన్నియును
వింటివే పౌలస్త్య! వివరంబుగాను
నిట్టికార్యము మఱి యెవ్వఁడు సేయు"
ననిన విభీషణుండపుడిట్టులనియె,
"అపరంజ్యోతియే యైన రాఘవుని
పాదసేవకుఁడనై [1]బ్రదుకుటకొఱకు
[2]అరయ నన్నుఁగూడ నటువీడివచ్చి
[3]సరగున రఘురాము శరణంబుఁ జొచ్చి
యీపాపములు సేయ నిది నాకు వశమె
యిందె యుండెదగాని యెందుఁబోయెదను
నిట్టికష్టపుచేత లేలచేసెదను
దొల్లి మైరావణుతోఁ జిన్ననాఁడు
కూడియుండఁగ మహాకుహకబుద్ధులను
నరయఁగా నేర్చె [4]వాఁడతియుక్తిశాలి
మాయవాఁడటుగాన మైరావణుండు
నారూపుఁ గైకొని నమ్మించి చొచ్చి
యిట్లు సేయఁగ నాకు నిన్నియు వచ్చెఁ
బటుశక్తి రాజేంద్ర! పరఁగ మాయావి
కొనిచనియనొ కాక కొసరమి లేక

[1] బ్రతికెడికొఱకు. [2] అరయున్ని నిహపరసాధనంబనుచు. [3] చేకొని. [4] వాఁడు తెసంతశాలి.

తనపాలిదైవంబుఁ దనపాలిగురువుఁ
దనపాలిటిస్వామిఁ దప్పనాడిననుఁ
దలవెక్కు వ్రక్కలౌఁ [1]దరలు ప్రాణములు"
అనవుండు హనుమంతుఁడతనిమాటలకు.
వినివిస్మయంబంది వివశుఁడై తెలిసి

—: హనుమంతుఁడు విభీషణుని మాటలనువిని వాపోవుట :—

అతిదుఃఖమును బొంది "హా"యని యేడ్చి
"యక్కట! రఘురామ! అవనీశతిలక!
పాపసంహారకా! పరమాత్మరామ!
వరభాననిధిరామ! వనజాస్త్రరామ!
నీకిటు దుర్దశ నేఁడేల వచ్చెఁ
బరఁగఁబంద్రెండేండ్ల బాలప్రాయమునఁ
గౌశికుయాగంబుఁ గరమర్థిఁగాఁచి
తాటకినొకకోల ధరయెల్ల నెఱుఁగ
నేసిన రఘురామ! ఇనవంశతిలక!
తెఱఁగొప్పఁదపసిచే దీవనల్పొంది
జనకుని యింటికిఁ జతురుఁడైపోయి
జనపతులందఱు జయజయయనఁగ
హరువిల్లు విఱిచిన హారామరామ!
వైదేహిఁ బెండ్లాడి వడినీవురాఁగఁ
బరశురాముఁడువచ్చి పవనవేగమున 390
[2]నడ్డగించినవేగ నతనిబాగణఁచి
యారూఢమైనట్టి యయోధ్యఁజొచ్చి

తొలఁగు. [2]అడ్డంబువచ్చిన అతనిమదముదీర్చి

పిన్నమ్మ కైకేయి ప్రియములేకున్నఁ
దల్లి దండ్రులయాజ్ఞఁ దలమోచుకొనుచు,
నడవులకరుగుచు [1]నఖిలమునులకు
నభయంబులిచ్చిన హారాఘవేంద్ర!
ఖరదూషణాదుల ఖండించినట్టి
ఓరాఘవేశ్వర! ఓరామచంద్ర!
నిర్మలసుజ్ఞాన! నిగమస్వరూప!
అరయంగఁదిమిరంబులణఁచినయట్టి
[2]రవికియునహితమ్మేర్పడిన చందమున
రాక్షసాంతకుఁడౌర! రణబలోద్ధామ!
పరమాత్మ! నీకునీపాటువాటిల్లె
నేమని వగతు నేనేమి సేయుదును
నని పెక్కుభంగుల నావాయుసుతుఁడు
తలపోసి తలపోసి తద్దయువగచి
పోనాడితినె రామభూవర! నిన్ను
నెల్ల రాణువతోడ నేర్పడనిలిచి
కరమర్థిఁ బోరాడఁగలఁడెయొండొకఁడు
నవనిజతోడ మాటాడినయట్టి
మాటలబీరంబు మడిసె నన్నియునుఁ
గొమరొప్ప రావణుకోర్కెసిద్ధించె"

—: అంగదాదులు హనుమంతునకు ధైర్యముఁ జెప్పుట :—

నని యని పలుమాఱు నలయుచుండఁగను
నంగదాదులు వచ్చి యనిలజు నెత్తి

---

1 అఖిలమునివరుల. [2]రవికి హితంబు మార్పడినచందమున. [3]దుడిశ.

యేల వగతువయ్య యితరునిభంగి
వగచుటకార్యమే వాయుతనూజ!
నీవిట్లు వగచిన నిం దెవ్వరైనఁ
డలపోసి చూచిన దక్షులున్నారె
నీవింతవగతువే నిజశక్తి మెఱసి
రామచంద్రులఁ జూడ రణభూమియందు
నీవెకార్యంబులు నిలువఁబెట్టితివి
పరఁగ వానరసేనప్రాణమెత్తితివి
తరుచరసేవకుఁ ద్రాతవునీవు
యీలంక మార్గంబు లీవెఱుంగుదువు
పొలుపొందరాజులపోకడ వినినఁ
బలుదెఱంగుల సేనభగ్నమైపోవు
భానుండులేని భూపట్టంబుకరణిఁ
జంద్రోదయము లేని శార్వరిభంగిఁ
బతిలేనిసతిభంగి ; పార్థివరహిత
మైననుఁ గార్యంబుల ట్లుండగాను
జెలఁగివారధి దాఁటిసీత నమ్మించి
తెఱఁగొప్ప సేనలఁదెచ్చి చేర్పించి
మాయల మాటల మరికోలుపోయి
తావ్యర్థమైపోయెఁదరుచరేశ్వరుఁడు
అనినిన్నుఁబలుకుదురఖిలదేశములఁ
బొరిబొరిజానకి పొలియునంతంత"
అనిప్రియమొనరింప నావాయుసుతుఁడుఁ
దెలిసియంతటలేచి ధీరుఁడై నిలిచి
"నాకుమోసము[1] లేదె ననుమోసపుచ్చి

[1]గలదె.

యుండక పొమ్మని యుక్తులఁజెప్పి
క్రూరుఁడై రాజులఁ గొనిపోయినాఁడు
నేవానిఁజంపెద నిజశక్తి మెఱసి
కొండలలోఁడాగి గుహలఁజొచ్చినను
నమరఁబాతాళంబు నందు కేఁగినను
నరయ నాకాశంబు నకునైనఁబోయి
మఱియుబ్రహ్మాదుల మఱుగుఁజొచ్చినను
బ్రాభవంబున వానిఁబట్టి ఖండింతుఁ
గాదేనిజగములఁ గరములఁబట్టి
ధీరతనొక చీర తెర నెత్తినట్లు
జెకలింతుఁ ద్రిదశులు భీతిల్లి వణఁక
నక్షత్రములు క్రుంగ నగములుఁ గ్రుంగఁ
బెడచేత మిన్నొక్క పెట్టునఁజఱతుఁ
జెలఁగి బ్రహ్మాండముల్ చెల్లఁజోరాడి
తెత్తు రాజుల నెన్ని తెఱఁగులనైన
మఱినాకసాధ్యంబు మహిలోనఁగలదె"
అనితనమదిలోన నాటోపముననుఁ
బవనతనూజుఁడు బాహాప్ఫళించి
"కలకురాక్షస మాయ కానంగరాదు
[1]యాపురికినిద్రోవ యదియెందుఁబోవు
నెరయవిభీషణ! నీవెఱుంగుదువు
పౌలస్త్య! చెప్పుమా పరఁగంగనాకు"
ననిగారవంబున[2]నంజనాసుతుఁడు
[3]అడుగ విభీషణుఁడాతనిఁజూచి

[1]ఆపురమునకుత్రోవ. [2]నతని గారవించి. [3]అడిగిన.

—: విభీషణుఁడు హనుమంతునకుఁ బాతాళలంకకుఁబోవు మార్గమును జెప్పుట :—

" కోమరొప్పనల్లదే కొలనులోపలను
నలువొంద[1] శేతవనజములు రెండు
నలువొప్పనున్న నానాళంబుఁజొచ్చి
పోవయ్యలంకకు భువనైకవీర !"
అనవుండు హనుమంతుఁ డానాళవీథిఁ
జనఁజొచ్చెనటఁ బోయిచనిచని యెదురఁ
గనియెనుగ్రాకారు ఘనబాహుబలుని
వాఁడంతఘర్జించె వారధుల్ కలఁగ
నతిభయంకరముగా నట్టహాసంబుఁ
జేసినమారుతి చెడ ఊకపోవ

—: మత్స్యవల్లభమరుత్సుతుల యుద్ధము :—

" ఎందుఁబోయెదవోరి ! యింకనాయెదుటఁ
జిక్కితి " వనవుండు చిరునవ్వు నవ్వి
కరువలిపుత్రుండు కైకోకవానిఁ
బెడచేత వేసిన భీతిల్లి [3]మిగులఁ
దెలిసివాఁడప్పుడు ధీరుఁడై నిలిచి
వలనొప్ప హనుమంతు వక్షంబుఁబొడిచె,
వాయునందనుడంత వాలంబుఁజాఁచి
పెట్టుకొన్నంతట భీతిల్లి యతఁడు
తనర హనూమంతుఁ దనువునొప్పింప
నాగ్రహంబున వాని నదరంటఁబట్టి

శీతల జలములు. [2] కావకపోవ. [3] మగ్గి.

వేసినవాఁడంత వివశుండుగాఁగ
నంజనీసుతు దేహ మలమి పట్టుటయు
వానిహస్తంబును వడిఁద్రోసెనంత
ద్రొబ్బినవాఁడంత దొలఁగకనిలిచి
పోరాడిరిద్దఱు భువనంబుగ్రుంగఁ
పాతాళలోకంబు బలువడిఁగలఁగ
[1]శీతాంశుభానులు చీకాకుపడఁగ
మలఁగక నక్షత్రమండలి వణఁక
నష్టదిగ్గజములు నతిభీతినొందఁ
నిరువురుఁడమలోన నిట్టుబోరాడ
నలయక మదిలోన హనుమంతుడంత

—: హనుమంతుఁడు మత్స్యవల్లభుని పరాక్రమమునకు నాశ్చర్యపడుట :—

నాతనిభుజశక్తి కాశ్చర్యమంది;
" చలమున నాతోడ సరిఁబోరెనితఁడు
[2]వీఁడెవ్వఁడో వీని వృత్తాంతమెల్ల
[3]నరయక పోరుట యదిబుద్ధిగాదు
కణఁగి ముందట రాచకార్యంబుకలదు"
అని నిశ్చయముఁజేసి యతనితోననియె.

—: హనుమంతుఁడు మత్స్యవల్లభుని వృత్తాంతమడుగుట :—

" [4]రావోయి! నాతోడ రభసంబుమెఱసి

---

[1] చంద్ర సూర్యాదులు. పెరెవ్వఁడో గాక వృత్తాంతమెరిగి. [3] అలయక. [4] రారోయి.

[1]యేకాంగివై పోర | నేమికారణము
యెవ్వని బంటవు యేదినీపురము
తనరంగ నీతల్లిదండ్రులెవ్వారు
నీపేరుఁజెప్పుమా [2]నిజముగామాకు "
నన జలచరసూనుఁడనిలనందనునిఁ
గనుఁగొని పలికెను [3]గర్వంబుమెఱసి
" పేరును బురమును బేర్కొనియెదుగ
సమయమా యీవేళ సమరంబులోన "
ననిన నా హనుమంతుఁడతనిమాటలకు
వెలయంగ మదిలోన విస్మయంబంది
" ఎదురుతన్నెఱుఁగక యేకాంగియిట్లు
దగఁబోరుటయు వీరధర్మంబుగాదు,
అటుగాన నొకమాట కమరనుత్తరముఁ
గరమర్థితోఁ జెప్పుకపటంబు మాని "
యనవుండు వినినవ్వి హనుమంతుతోడ
మనమారఁబలికె నామత్స్యవల్లభుఁడు

—: మత్స్యవల్లభుఁడు తన జన్మవృత్తాంతముఁ జెప్పుట .—

" వినవయ్య నాకథ వృత్తాంతమెల్లఁ
బొలుపొంద నావాయుపుత్రుఁడైనట్టి
హనుమంతుఁ[4]డనఘాత్ముఁ డరయ మాతండ్రి
[5]తెఱఁగొప్ప జలచర తిమియు మాతల్లి
పాతాళలంకకుఁ బతియైనవాఁడు
మమ్మేలునాతఁడు మైరావణుండు

---

[1]యో...గి. [2]నిత్యంబు. [3]మార్గంబు. [4]దనకు...డ. [5]చెలువొందతిమియును జలచరమాతల్లి.

వలనొప్పనను మత్స్య వల్లభుఁ డండ్రు
హనుమంతు పుత్త్రుండనటుగాననన్నుఁ
గెలువకపోరాదు గెలిచిన పిదప
నీవునీదెస కేఁగు నిఖిలైకవీర !
అనవుండు హనుమంతుఁ డాశ్చర్యమంది
"వాయుజుఁడేయూరు వనితయేయూరు
పొలుపొంద హనుమంతు పుత్రుండనుచు
బొంకుచున్నాఁడవు పొసఁగదీమాట
పరఁగ[1] వాయుసుతుఁడు పటుబ్రహ్మచారి
[2]కలదె బొంకితివిట్లు గపటమార్గమున"
(ననవినియతఁడంత హనుమంతుకనియె)
"బొంకనాకేటికి పొలుపొందనాదు
జన్మప్రకారంబు[3] సరసతవినుము
శ్రీరాము పంపునఁ జెలఁగివాయుజుఁడు.
వెలయంగజానకి వెదకేటికొఱకు
పొలుపొందలంకకుఁ బోయేటియపుడు
[4]చెలఁగియంబుధిదాఁటఁ జమటగ్రమ్మఁగను
[5]నరయఁజెమటఁబుచ్చి యంబుధికై వఁ
దిమియనుమీనంబు తెఱఁగొప్ప[6] గ్రింగె,
గ్రింగిన[7] మీనంబు మేలుకడుపున
మనమారఁబుట్టిన మత్స్యవల్లభుఁడ
నేవీని పంపున నిందున్నవాఁడ
ననహనుమంతుండు నాత్మలోపలను
వానిమాటలకును వడిసంతసిల్లి

---

[1] హనుమంతుఁడు బ్రహ్మచార్యుండు. [2] కలరెబొంకితివికాన. [3] చెప్పద. [4] జలనిధిదాటంగ. [5] అరయంగనిధిపుచ్చి. [6] మృంగ్గవి. [7] గర్భంబుమీను.

తనసుతుఁడౌటెఱిఁగి తరుచరేశ్వరుఁడు
కరమర్థివానిపైఁ గారుణ్యదృష్టిఁ
బఱపెనుగడుఁగృపా పారీణుఁడగుచు
"నేహనూమంతుండ నీవునా వలన
జన్మించితదిగాన సంతోషమయ్యెఁ
జెలువొందనాపని సేయనోపుదువె"
యనవుండునాతండు నతిసంతసమునఁ
[1]జయ్యన భక్తితో సాష్టాంగమెఱఁగె,
ముకుళితహస్తుఁడై ముందటనున్న
మత్స్యవల్లభుఁజూచి మారుతాత్మజుఁడు.
కడఁగి[2]సంప్రీతినిఁగౌఁగిటఁ జేర్చి
తెఱఁగొప్ప నతనికి దీవెనలిచ్చె,
తనర వేడుకనున్న తండ్రినిఁజూచి
[3]మత్స్యవల్లభుఁడంత మనమారఁబలికె,
"చెప్పుడేపనినైన సేయనోపుదును"
ననవుండు హనుమంతుఁడా పుత్రుఁజూచి
కణఁగిముందట రాచకార్యంబుకలదు
కాననేఁబోయెదఁగడఁగి రాక్షసుఁడు
మాబుద్ధిఁదప్పించిమము మోసపుచ్చి
యెసఁగంగరాజుల నెత్తుకఁబోయె
[4]నేయుక్తిచేనైన నే వానిఁజంపి
తెఱఁగొప్పరాజులఁ[5]దెచ్చుటకొఱకుఁ
బోవుచున్నాఁడను బొలుపొందనాకు
మర్మంబుజెప్పుమా మత్స్యవల్లభుఁడ !

---

[1] జెలువొంద. [2] సద్భక్తిమై. [3] తామసయుక్తుండై చెలువొందతలుగా. [4] యెయుపాయంబునయె. [5] దెచ్చుదనుదు.

అనవిని హనుమంతుకాతఁడిట్లనియె
[1]సమరోత్సప్రండును సాహసికుండు
కపటవిద్యలయందు ఘనమైనవాఁడు
అరయనాతనిపురి యజునకునైన
నూరకపోరాదు ఉడురాజుకైన
నెనఁగనీవాపుర మెట్లుఁజొచ్చెదవు ”
[2]అదినీకుఁజెప్పితి నతిదుర్గమంబుఁ
జనిచొచ్చి పోవను [3]జతనంబుగాదు
యేపారనాత్రోవయిదె [4]పొమ్మునీవు
చెలగినీపని యెల్లసిద్ధిఁ బొందెడిని
పొలుపొందగామతి [5]పోవుచోనపుడు
తరుచరేశ్వరనన్ను దలఁచు[6]ముపత్తు ”
ననుచు[7]యుక్తులుఁజెప్పి యతివేగముననుఁ
జెలువొందఁజనియె నాజలచరసుతుఁడు

—: మైరావణుఁడు రామలక్ష్మణులను గాళికిబలియివ్వఁ బ్రయత్నించుట :—

అక్కడ దనుజేశుఁడతిసత్వమునను
నామహారాజుల నామహాశక్తి
కరయఁగ బలియివ్వ [8]నాగ్రహంబెసఁగ
[9]నెరయంగఁగ్రొత్తగా నీళ్లుతేవలయు
నన్యులకెఱుఁగింపుటది బుద్ధిగాదు
అనుచుసహోదరి యతివదోర్దండిఁ

---

[1]సమశోత్సవుండుశాహసకృత్యుండు. [2]అనిచెప్పి త్రోవయతి దుర్గంబు. [3]సమ్మతమ్ము కాదు. [4]గానియందు. [5]పోయెయవుడు. [6]వచ్చెదను. [7]బుద్ధులు. [8]ననికాగ్రహమెసంగ. [9]నెరయునదిలొత్స.

బిలిపించి వేడ్కతోఁ బ్రియమొనరించి
తనపూర్వవైరంబుఁ దలపోయకతఁడు
చెలువొందు మర్మంబుఁ జెప్పెనాసతికి
రామలక్ష్మణులను రాజనందనుల
భద్రకాళికి నేఁడు బలిసేయవలయు
[1]నెరయుఁగాఁగ్రొత్తఁగా నీళ్లు తెమ్మనుచుఁ
[2]బంపినఁ జనవిధి పంపినయట్లు
బంపిననాయింతి పనిబూనియరుగ
వెలువడిపురవిధి వేగనేతెంచి
ముడమొప్పు మొగసాల ముందట నున్న
కరమొప్పు [4]నౌకత్రాసు గ్రక్కున నెక్కి
యాపురద్వారంబు [5]నంతటవిడచి
పరఁగ నల్దిక్కులు పరికించి చూచి

—: మైరావణుని చేతలకు దోర్దండి వగచుట :—

యతఁడుచేసిన చేతకాత్మలోవగచి
[6]కన్నీళ్లుకారంగఁ గాంత చెక్కిటను
"వీఁడేలగర్వించె వీనిరాజ్యంబు
పోవలయునొకాక భోగంబులకట!
ఆసభామందిర మణఁగెనోకాక
వడినంత్యకాలంబు వచ్చెనోకాక
కాకున్న నేఁడేల కమలాప్తకులులఁ
బొలుపొందనిటుఁ జంపు బుద్ధేలపుట్టు
కపటవిద్యలచేతఘనుల నిద్దఱిని

---

[1] నెరయునదిలో క్రొత్త నీళ్లుదెమ్మనుచు. [2] పెంపునత. [3] త్రాసు. [4] నాత్రాసు.
[5] యపుడు వెడలి. [6] నిలిపి కన్నీళ్లు కాంతచెక్కిటను.

నణఁగించఁ దెచ్చెనో యనదలఁ జేసి
[1]యీ రాజపుత్రులకిట మరణంబు
అక్కట! కానోపునది నిశ్చయంబు
గాక రాఘవులకుఁ గలదె మరణము
వాయునందనుఁడును వనజాప్తకులుల
వెదకంగ రాఁడేల వెలయ [2]నీపట్ల"
ననియిట్లు బలుకుచు నశరీరివోలె
యేటికిఁ బోవుచు నిట్లని పలికె,
"ఇట్టి మహాత్ములకిట్టి దుర్దశలు
వాటిల్లుచున్నవి పరులెంతవారు
పొలుపొందనీ[4]రేడు భువనంబులెల్లఁ
బాలించుచున్నట్టి భానువంశజుల
దీనులుగాఁ జేసి తెచ్చినాడితఁడు
కరకురక్కసు మాయఁ గానంగరాదు
యెఱుఁగంగఁ బోరాదు యినకులోత్తములఁ
దెఱఁగొప్ప వెదకంగ దిక్కు లేదయ్యొ
నరయ నీవిధి గెల్వ నెవ్వరి[5]కైనఁ
దరముగాదను మాట తథ్యంబు నేఁడు
యిఁక మీఁద రాజులకెవ్వరు దిక్కు
తనసుతునకు దిక్కు తగమాలినట్లు
మనువంశజులు దిక్కుమాలిరో నేఁడు"

— : అంజనేయుఁడు దోర్దండిని సంధించి రామలక్ష్మణుల వృత్తాంతమునుఁ జెప్పి తన నిజరూపమునుఁ జూపి నమ్మించుట. —

అనియిట్లు పలుకుచు హా! యనియేడ్చి

---

1 యీ రామలక్ష్మణుల. 2 నిట్లనుచు. 3 పాటింపుచున్నవి. 4 నీకిటు. 5 వశము.

దైవంబుఁదూఱుచు దగ్గఱవచ్చు
నాసమయంబున నంజనీసుతుఁడు
తరుణిమాటలువిని తాసంతసిల్లి
డగ్గఱవచ్చి యాతరుణికిట్లనియె
"నింతిరో! ఒకమాటయిప్పుడేమంటి
మహిపతులకు దిక్కు మాలె పొమ్మంటి
నీసుతునకుదిక్కు నెరయ లేదంటి
నెరయరాజులకును నీతనూజునకు
దిక్కు నేనే సుమ్మి దివిజుల్సాక్షి
వారెవ్వరెఱుఁగింపు వనజాక్షి! నీవు."
అనవుండు దోర్దండి యతనివీక్షించి
"ఎందుండి వచ్చితి వెవ్వఁడవీవు
...ందూలకే తేర నేమిగారణము
కోతిరూపులవారు కుశలవాక్యముల
నేనోటఁ బలుకుదురిదికొత్త నాకు
నీవెవ్వఁడవు మరి నీకుఁ బేరేమి
యెవ్వనిపనిబూని యిటకువచ్చితివి
యెఱుఁగింపు" మనవుఁడు యీ తెఱంగెల్లఁ
జెప్పిన దోర్దండి చిత్తంబునలర
"నింతిరో! వినవమ్మ యినకులోత్తముల
మాయలనణఁగించి మైరావణుండు
కొనివచ్చియున్నాఁడు కువలయేశ్వరుల
నరయవచ్చితి నేను నంజనీసుతుఁడ
నతివరో! నాపేరు హనుమంతుఁడంద్రు"
అనవుండు దోర్దండి యతిసంభ్రమమున
"వానరోత్తమ! నీవు వాయునందనుఁడ

వనుమాట నేనమ్మ నలర నీరూపుఁ
జూపవే యనవుండు సొంపుదీపింప
హనుమంతుఁ డెంతయు నాకాశ మెల్లఁ
బెరిగిచుక్కలు మొల[1] పేరులుగాఁగఁ
బ్రియమంది దోర్దండి పేర్మియట్లున్న
హనుమంతుఁ గొనియాడి యాత్మలో నమ్మి
మఱియుముప్పదిరెండు [2]మణుగుల బరువు
పెంపారఁ దన కాలఁ బెట్టినయట్టి
సంకెల బరువుకు [3]సైఁపక యింతి
[4]బ్రతిమాలి దానిని భగ్నంబుఁ జేయు
మనవుండు హనుమంతుఁ డా సంకెలపుడు
వామహస్తంబున వడినుగ్గు జేసి
వనితతో నిట్లనె వాయునందనుఁడు
“ నీపతి పేరేమి నీకుఁ బేరేమి
నీ నెత్తి కడ వేమి నీసంకెలేమి
నీసుతునకు నైన నిర్బంధమేమి
చెప్పు మేర్పడ నన్న శ్రీరాముదూతఁ
గనుఁగొని రాక్షసకాంత యిట్లనియె.

—: దోర్దండి హనుమంతునకుఁ దనవృత్తాంతమును దెల్పుట :—

వినువాయునందన! విశదంబుగాఁగఁ
జెలఁగి మైరావణు [5]చెల్లెలు నేను
(దోర్దండి నా పేరు దుర్వారశౌర్య!)
కరమర్థి నాపతి కాలదత్తుండు

---

[1] పూసలు. [2] ముగులబరువు. [3] జాలక. [4] ప్రాలుపొందయిదివిరిచి పావెయువయ్య.
[5] చెలియదోర్దండి.

[1]తనరంగమాయందు దైవంబు కృపను
సుతుఁడొకఁడు జనించె సూర్యసన్నిభుఁడు
నీలమేఘుండను నిత్యశౌర్యుండు,
మైరావణునకును మాతంగివలన
నుదయించె నొకకన్య యుత్పలనేత్రి
వలనొప్పగా రూపవతియనుపేర
నది పుట్టినప్పుడే యశరీరి పలికె
"వలనొప్పనీయింతి వరియించినట్టి
యాతఁడే యీలంకకధిపతి యనుచు
నీలమేఘునకును నీరూపవతికి
బ్రహ్మసంఘట్టన పరఁగంగనిజము"
అని చెప్పి యశరీరి యణఁగెనంత
మనసునఁ బెగడొంది మైరావణుండు
నంతకాకారుఁడై యాగ్రహంబుననుఁ
గోపించియప్పుడు కొలువులోనున్న
[2]సుతునకు సంకెలు జోడించెనపుడు
సుతుకాళ్ల సంకెలఁ జూడంగలేక
చెప్పితిఁబ్రియములఁ జెలువార నేను
తోడఁబుట్టిననన్ను దుష్టుఁడై వాఁడు
కోపించిసంకెలఁ గొమరొప్పఁబెట్టి
కడవఁ జేతికినిచ్చి కష్టమార్గమునఁ
బనిపంపు [3]సేయించుఁ బవనతనూజ!
నీవు ధర్మాత్ముఁడౌ నీతిమంతుఁడవు
నినుఁజూచినప్పుడే నిఖిలైకవీర!

---

[1]తమయిరువురువలన. [2]కాంతుని పట్టనకడిది కోపమున ధృతి బాసి తెగజూచి తివిరి యున్నంత. సేయుండు.

పరఁగంగ నాతపః ఫలమెల్లఁబండె
సంతోషమయ్యె నో శాఖా మృగేంద్ర!"
అనవుండు పవనజుండా యింతిఁజూచి

—: హనుమంతుఁడు దోర్దండిని సమాశ్వాసపఱిచి మైరావణునిగుఱించి వివరములనడుగుట :—

నీవేల వెఱచెదు నీపుత్రుఁదెచ్చి
పాతాళలంకకుఁ బట్టంబుఁగట్టి
పెంపారనాయింతిఁ [2]పెండ్లి సేయింతు
మత్తుఁడై యున్నట్టి మైరావణేశు
జంపుదు దివిజులు సంతోషమంద
రాజులఁగొని తెత్తురభసంబు మెఱయ
నివి నిశ్చయంబని యింతిరో! నమ్ము
మనుచు ధైర్యముఁజెప్పి హనుమంతుఁడవుడు
"సతివరో! యొకమాట అరమరలేక
చెప్పుమాయడిగెద సిద్ధంబుగాను
సఖియరో! దనుజునిసమయ[1]ముఁజెపుము
మఱియును దక్కిన మంత్రులెవ్వారు
యెవ్వరెవ్వరు వానికిష్ట కృత్యములఁ
జరియించువారల సరగునఁజెప్పు"
మనవుండు హనుమంతు కనియెదోర్దండి

—: దోర్దండి మైరావణుని వృత్తాంతమును హనుమంతున కెఱుకపఱచుట :—

"పరఁగ నాతఁడు మహాప్రాణుండుతలఁప

---

1 మెరుగింపు. 2 చెప్పుమునాకు.

నతవిప్రాణంబు వింధ్యాద్రిపై నుండు
నేడువాకిళ్లతో నెసఁగుచునుండుఁ
బాషాణముననుండు భ్రమరంబు లేదు
నొండొంటిఁ[1] జూడక యొగిఁజొచ్చి వెడలు
నరుదుగానందులో నరుగుచునుండుఁ
బెనఁగకుండఁగఁ బట్టి పెనచి[2] యోడించి
యొక్కటఁ జంపక యుద్ధంబులోనఁ
జావు లేదనుమాట సత్యంబు నమ్ము
మదిగాక మంత్రులు నతిబలాఢ్యులను
నేపురఁ జంపక యేర్పడఁ దతఁడు
నీకెదురెవ్వరు నిఖిలైకవీర!
యిట్టి బలాఢ్యుండు ఈరావణుండు
పవనజ! చూచితె పాతాళలంక
రత్నగోపురములు రమణీయమైన
బంగారుమేడలు భద్రశాలలును
రవిసోమవీథుల రంజిల్లుచుండు
వనములు చెఱువులు వనజాకరములుఁ
కేళీగృహంబులు గజశాలలమర
బహురత్నములతోడఁ బ్రబలమైయున్న
వాణిజ్యగృహములు వలనొప్పుచున్న
కోటలు తొమ్మిది కొమరుదీపింపఁ
గనకంపుకోటయు [3] ఘనమైనవెండి
రాగికోటలు పుక్కరాతికోటలును
నిటికకోటయు మఱియినుకకోటయును
[4]నింపులుఁ జెన్నొందు యిత్తళికోట

---

[1] గూడక యొగి. [2] యొట్టించి. [3] గా వెండికోట. [4] యింతయుఁ జెన్నొందు.

ముక్కంటి మెచ్చిన ముత్యాలకోట
పగడంపుకోటయు [1]పరఁగంగనచట
మిన్నులతోనంటు మెఱుఁగుక్కై వడిని
కోటకనొక్కొక్క కోటిరాక్షసులు
ఘనబలులెప్పుడు కాఁచియుండుదురు
అట్టికోటలుదాఁటి యరుగంగవలయు
వనచరరూపుని వారు [2]పోసీరు
తొరగాఁగఁద్రాసుకు ద్రొక్కిపోవలయు
నవుగాన వేరొక్కయాకృతి దాల్చు"

—: హనుమంతుఁడు ముంగిసరూపమును దాల్చి
పాతాళలంకను బ్రవేసించుట :—

మనవుండు హనుమంతుఁడతి సూక్ష్మమైన
ముంగిసరూపంబు ముద మొప్పఁదాల్చి
కనకపు[3]ఘటములోఁ గరమర్థినుండెఁ
గలశంబు శిరసునఁ గరమర్థిఁ బెట్టి
పాలుపొంద దోర్దండి పురమువాకిటకుఁ
జనుదెంచి యాత్రాసుఁ జయ్యనఁద్రొక్కెఁ
ద్రొక్కినయాత్రాసు తోడ నేమొగసె
వాకిటికావలివాఁడుగ్రుఁడయ్యె
నతివేగ బెగడకుమని సాహసమునఁ
[4]గపిరాజువానిచేఖడ్గంబుఁబుచ్చి
కొనివ్రేయవాఁడంత గుంభినిఁగూలె
రక్తాక్షుఁడిలఁగూల రమణిసంతోష
కారణు హనుమంతుఁ గనుఁగొనిపలికె

పరగినయట్టి. [2]చొరనీరు. [3]కలశంబులో. [4]కడునలి. [5]కరమున.

——: మారుతి మైరావణుని మంత్రులను జంపుట :——

" మారుతీ ! వినవయ్య మంత్రులమున్న
చంపక యేపనిసాధ్యంబుగాదు
అనుచు నాదోర్దండి యతివేగమునను
మనమార ఘటికుని మాళిగఁజూపె
నతనిమర్దించిన హనుమంతుఁడంత
[1]నెసఁగసూచిముఖుని నిలుఁజూపుటయును
దర్పించివానినుద్ధతి వ్రేసెనంత
సురసుర స్రుక్కుచు సూచిముఖుండు
వడవడ వణఁకుచు వనచరుఁజూచి
వినవయ్య యిప్పుడు వీరపుంగవుఁడ !
వలనొప్ప హనుమంతు వాలంపుకోట
మారాజు పంపున[2]మన్నీలకొఱకు
గర్వించి పొడిచిన ఘనమైన ముక్కు
[3]విఱిగినతోడనే వేగవచ్చితిని
పాఱినబంటను పంతమా చంప "
అనవుడు వాయుజుండతనిమన్నించి
మఱియును గలయట్టి మంత్రులయిండ్లు
దోర్దండి చూపినఁ దొరకొనిచంపె
నంతదోర్దండితో హనుమంతుఁడనియె

——: హనుమంతుఁడుదోర్దండిసుతుఁడగు నీలమేఘునకు ధైర్యముఁ
జెప్పి రామలక్ష్మణులను గలిసికొనుట :——

" రాజులెందున్నారు రమణి ! నీసుతునిఁ
జూపుమా యనవుడు సుదతికొంపోయి

---

[1] యొప్పున. [2] మహీపతులకొఱకు. [3] విరిగినతనకి తిరిగివచ్చితిని.

కారాగృహంబున గాసిలియున్న
తనతనూజునిఁ (జూప) దండివిక్రమునిఁ
[1]గొమరొప్ప నీలమేఘుఁడు చూచిపలికె
" ఇదియేమి [2]ఓతల్లి ! యీకపీశ్వరుఁడు
యెందుండి వచ్చెనో యిట కేలవచ్చె
[3]సహియింపరాని నీసంకెలయేది
అనిబెగడినఁ జూచి యతివయిట్లనియె,
" మనభాగ్యవశమున మనలరక్షింప
వచ్చినశూరుండు వనచరోత్తముఁడు
తలఁక నేటికి నీవు తరుచరేశ్వరుని
పాదపద్మములకు భక్తితోఁ మ్రొక్కు "
మనవుండు చనుదెంచి యానీలమేఘుఁ
డతిభక్తితో [4]మ్రొక్కననియె వాయుజుఁడు
" [5]నీవేల వెఱచెదు నీకు నేనండ
పరఁగ నీవురికిని బట్టంబుగట్టి
మైరావణునినైన మదమణంగింతు "
ననుచువిశ్వాసంబు నతనికిఁగొల్పి
" పొలువుగావాఁడునిర్ [6]బొడఁగనె నేని
[7]మన్నించఁదూరకే మార్గంబులేదు
కానయుద్ధంబునఁగానరాకుండ
నేపారదొలగుము [8]యెచ్చటికైనఁ
గాదేని మర్మంబుగలిగినఁజెప్పు
మనివానిఁదోడ్కొని యవనీశ్వరులను

చూపుట. [2]దోర్దండి. [3]సఖియరాని కొలిసంకెలయేది. [4]నిజహస్తముల్ మోగిచి. [5]తనికకమరియున్న తనిమావాయుజుండు. [6]బాగడసేసి. [7]మన్నించినూరకేరి వైపైన. [8]యెడకైచోట.

దోర్దండి చెప్పినతోరంపు వేడ్కఁ
[1]గనియుక్కు పెట్టెను గరమునఁదాల్చి
వెలుపలఁగొనిపోయి వెలయంగమిమ్ముఁ
గొమరొప్ప నొకకొండగుహలోనదాచి
మనసు[2]లెస్సగలేక మహివర! మీరు
యెట్లున్నవారకో యీమందసమున
నిశిచరమాయుల నెట్లున్నవారో
[3]తోపదుమదిని సంతోషంబులేక
మందసమంతట మఱియునుదెఱచి
దనుజమాయలచేతఁ దగిలి మీరందు
నలసి నిద్రించెడి యాచందమునను
మెల్లనేడగ్గరి మేలుకొల్పుటయుఁ
దెలిసి హనుమంతునిఁ దెఱఁగొప్పఁజూచి
("యిదియేమి పవనజ! యిటకురా మనకుఁ)
(గారణమేమని" కణఁగిపల్కుటయు)
("మైరావణుండను మనుజాశనుండు)
(తెఱఁగొప్పమిమ్మిటఁ దెచ్చినవాఁడు)
వానిమర్దించెద వలనొప్పఁబోయి"

—: హనుమంతుఁడు మైరావణుని జంపుటకై
పాతాళలంకనుఁ బ్రవేసించుట :—

అనిపల్కుటయు జయమనుచుదీవించి
మరిమీరుదనుజుని మాయసత్వమున
నిద్రఁగప్పినఁజూచి నిఖిలధర్మాత్మ

---

[1]మంధవాసాకారంబుదాల్చి. [2]వగలేక. [3]చూడక మనసుసంతోషంబుగాదు.
[4]సంబటుగాన.

కీపాటువాటిల్లె నేమనవచ్చు
ననివిధి దూఱుచు నరుగుచోఁ దనదు
వాలరోమంబులు [1]వాఁడిగాఁ జేసి
పరువడి [2]పెట్టెను బదిలంబుచేసి
కరువలిపుత్రుండు కడునుగ్రుఁడగుచుఁ
దివిరియాపురమంత దీరుడై చొచ్చె.

—: హనుమంతుఁడు పాతాళలంకఁ జొచ్చుటయు
నూదిముఖుఁడు మైరావణున కెరుకపఱచుట :—

అటమున్నె లంకలో నీవార్తఁ [3]దెలిసి
[4]నూదిముఖుండంతఁ జూచి రావణుని
మొగసాలముందఱ మొఱవెట్టుకొనుచు
"దేవ! నేఁడొకకోతి తెగువమైవచ్చి
రక్తాక్షుఁ బొరిగొని రభసంబు మెఱసి
మంత్రులనందఱ మడియించిపిదపఁ
గ్రూరుఁడై పురములోఁ [5]గ్రొవ్వియున్నాఁడు 620
దేవదానవులకు దృష్టింపరాదు
నీపట్టణముఁ జొర నితఁ డెంతవాఁడు
చలమున నేనీనిఁ జంపనోపుదును
[5]నరయఁ జెప్పితినీకు నసురాధినాథ!
నాకెదురెవ్వరు నరభోజనుండ!"

—: మైరావణుఁడు వృత్తాంతమెల్ల నరసి
హనుమంతునితో యుద్ధమునకుఁ గదలుట :—

అనిన మైరావణుండనగ బెట్టురికి

---

[1] వడిరావు పెట్టి. [2] మందసము. [3] లెల్ల. [4] నూదిముఖుండనువాడు. [5] క్రేంగుచున్నాండు. [6] యరుగ.

కరమర్థి రాజులకడకేఁగుదెంచి
వారట లేకున్న వగచి భీతిల్లి
చనుదెంచి మంత్రుల చావులఁజూచి
రయమునఁ బడియున్న రక్తాక్షుఁజూచి
దోర్దండిఁగానక తోరంపు[1]భీతి
నీలమేఘుఁడు లేని నేరమిఁజూచి
మనమునఁ[2]గుందుచు మైరావణుండు
కొలువుకూటమునకుఁ గొమరొప్పవచ్చి
చతురంగబలములఁ జయ్యనఁబిలిచి
దండనాయకులనుఁ దగఁజూచిపలికె
"వింటిరె! యొకకోతి వెఱువకవచ్చి
కడఁగి రక్తాక్షునిఖండించివైచి
మంత్రులఁబొరిగొని మలయుచున్నాఁడు
కాన నాకపిఁ జంపఁ గదలి పోవలయు
(ననుచునాజ్ఞాపించి యండలుఁగూడి)
సంభ్రమంబునఁజని చయ్యనవచ్చి
వయ్యాళితోడను వాలుచున్నట్టి
హనుమంతుఁగనుఁగొని యార్చిపెల్లుబ్బి
శరవృష్టిఁగురియింపఁ జతురుఁడైనిలిచి
వాలముఖంబున వరబాణతతులఁ
దునియలుగాఁజేసి తుండించివైచి
రథములువిఱిచి సారథులనుగ్గాడి
కరిఁగరిఁ[3]ద్రోవేయ గగనంబుముట్టఁ
దురగంబుతోడను దురంగంబువేసి
రథములతోవైచి రథములఁజిదిపి

---

[1] కడకు. [2] గొందించి. [3] చెలంగరప్పించి.

రథసారథులఁబట్టి రణవీథిఁద్రుంచి
తనవాలమల్లార్చి దర్పించి మెఱసి
పదుల నూఱుల వేల బంధించి పట్టి
వసుమతితోడుత వరగర్వమెసఁగ
తరువులఁగొండలఁ దనరంగఁబెఱికి
దనుజసేనలమీఁదఁదగ వేసిచంపె

—: హనుమంతుఁడు శతజిహ్వాది రాక్షసులను మడియించుట :—

అంతట శతజిహ్వుఁడవలీలఁదాఁకఁ
జెలువొందగావాని జిహ్వలఁబెఱికి
కడునుగ్రముగ వానిఁ గడ జీవుఁజేసి 640
యంతటఁబోనీక యాగ్రహంబునను
వెలయరోషము విశ్వజిహ్వునిఁదాఁకి
వక్షంబుఁ బొడిచిన వాఁడంతమ్రగ్గె
రోషించి మఱిఖడ్గరోమునిఁజంపెఁ
గాలదంష్ట్రునిఁబట్టి ఖండించివైచె
సేనాధిపతి నుగ్రసేనునిఁ జంపె
వజ్రకవచుని మెడకు వాలమ్ముఁజుట్టి
వసుమతిపై వ్రేసి వానినిర్జించె
ముందట నాసాదిముఖుఁ బొడఁగాంచి
"ఓరి! శూరుఁడనంచు నుదరిపడెదవు
మునుపునాచేతను ముక్కుఁబోనాడి
పిదపను లంకలోఁ బిరికి నేనంటి
బ్రతిమాలితినంటి పందననుకొంటి
[2]వెంత వేగంబున నిటవచ్చినావు"

ననుకొంటి. [2]యంత వేగుడవై తిరియిటవచ్చినావు.

అనివాలమున వాని నదరంట వ్రేసి
తాఁగాల వక్షంబుఁదన్ని చంపుటయుఁ
[1]బొరలివాఁడంతట భూమిపైఁగూలె
మఱియును గలయట్టి మంత్రినందనులఁ
[2]బొరిఁగొని యాభంగిఁ బొలియించుటయును
[3]గోపించిగదఁబుచ్చుకొని దీర్ఘజిహ్వుఁ
డేపునఁ బఱతెంచి యనిలజుఁ దాఁకెఁ
దాఁకిన[4]నుగ్రుఁడై తరుచరేశ్వరుఁడు
[5]చేగదతో దీర్ఘజిహ్వునిఁ జంపె

—. హనుమంతుఁడు జంబుమాలిని జంపుట :—

నంతటఁ గోపించి[6]యాగ్రహంబునను
నరదంబుఁదోలుక యాజంబుమాలి
హనుమంతుఁదాకిన నతిధీరుఁడగుచుఁ
[7]బవనుజుఁడేసిన బాణంబులెల్ల
రయమునఁబొడిచేసి రాక్షసుఁదాఁకి
[8]తాలతమాలాదితరువులనపుడు
ఉరవడి దనుజుపై నొగి వేసివాని
[9]రథము ముక్కలుచేసి రాక్షసుఁబట్టి
పెనసి వాలముఁగట్టి బిట్టుదట్టించి
కొనకాలఁబట్టి యాక్రోశింపవాని
వడిఁద్రిప్పి నేలపై[10]వైవగావాఁడు

---

[1] పోసినాడంతలో. [2] పొరియించుటిభంగి పొలియించుటయును. [3] కోపిచ్చుక వియించుకొనదీర్ఘజింహు. [4] నచపలుండై. [5] చేతిగదనైచి. [6] అగ్నిమైయుండు. [7] పవనుజు నేసిన ....ంబులెల్ల. [8] తాలతమాల చన్పకతరువులాది. [9] చెక్కలుజేశి రాక్షసులబట్టి. [10] వైచివైచుటయు.

తలద్రవ్వయ్యాలై పడి ధరణిపైఁగూలె

—: హనుమంతుఁడు అగ్నికేతుని బరిమార్చుట :—

వాఁడుఁగూలుటఁజూచి వడిఁగోపగించి
కెరలుచునాయగ్ని[1]కేతుఁడు మిగుల
దట్టించినొక భద్రదంతి పైనుండి
శరపరంపరలచేఁ జటులవేగమున
బలియుఁడై హనుమంతుపైఁగురియింప
నచలుఁడై హనుమంతుఁడాబాణతతుల
బలియుఁడై పొడిచేసి పటుశౌర్యగతినిఁ
(గోలియూయేనుఁగ తొండంబుఁబట్టి)
కుదియించి పడవైచెఁగుంభిని మీఁదఁ
[2]గరినంతఁదెగటార్చి కలకురక్కసుని
తలపట్టిపడవైచి తన్ని చంపుటయుఁ

—: మారుతి మైరావణుల యుద్ధము :—

[3]గనిరావణుండంతఁ గడునుగ్రుడగుచుఁ
గటాకటా! యీకోతి కడఁగిరాక్షసులఁ
బొరియింపుచున్నాఁడు పోరిలోపలను
వీనిఁజంపకయున్న హితంబుగాదు
అనుచుఁగోపాగ్నులు నండందనిగుడ
ననలార్కసంకాశ మగురథంబెక్కి
వరదివ్యశస్త్రాస్త్రవైఖరితోడ
మైరావణుఁడు వచ్చి మారుతిఁదాఁకి
పరఁగంగఁదనతపోబలమునఁజేసి

[1] కేతుండనువాడు. [2] కడిమునై. [3] కనుగొనిరావణు. [4] అనవార్క.

తెఱఁగొప్ప వడసిన దివ్యబాణముల
వర్షంబుగురియుక్కై వడి గుప్పెనపుడు
కలఁగక ధీరుఁడై కరువలిసుతుఁడు
కదలకయున్న యాకారంబుఁజూచి
[1]మైరావణుండంత మదిలోనఁదలఁచె
కాలాగ్నిరుద్రుడో కడఁగి యావీర
బద్రుఁడో యత్యుగ్రపావకవరుఁడో !
ప్రళయకాలమునాటి భైరవుండ[2]గునో
[3]ఒనరనుపేంద్రునికుపమింపరాదు
(ఇతఁడు వానరుఁడని యేనమ్మరాదు)
అనుచు రాక్షసవీరుఁడతివిస్మయమున
నరయుచు రౌద్రబాణము లేయఁదొణఁగె
సరినాల్గుశరములు సాధించిమఱియు
వలనొప్పమారుతి వక్షంబుఁవ్రేయ
నదితాఁకి వివశుఁడై నగచరేశ్వరుఁడు
అంతలోఁ[4]దెలివొంది యాతనిరథము
కోపించియవలీల కొనినొగల్ పట్టి
యదరంటనేలతో [5]నణఁచెనాక్షణమె
విలుఁదునుకలుచేసి వెలయుసారథుని
నుక్కడంగఁజేసె నుగ్రతమెఱసి
మరియంత విరథుఁడై మైరావణుండు
గదఁబుచ్చుకొని వచ్చి కరువలిసుతుని
వదలకవ్రేసిన వనచరోత్తముఁడు
వడిఁమొగ్గి ధృతిదూలి వలనొప్ప లేచి

---

[1] కలఁక మైరావణుదపోయదొణగి. [2] డో కాని. [3] వొనరనుపేంద్రుండనివుప. [4] దెదలిసి.
[5] .... మెనక్షణ

గదరెండుతునుకలుగా చేసివిఱిచి
మెఱసివాలముచేత మెడఁజుట్టిపట్టి
భూమిపై నడఁచియుఁ బొరలించిదనుజు
తలవ్రక్కలుగఁగొట్టి [1]దట్టించినిలిచె,
అంతమైరావణుండత్యుగ్రుఁడగుచుఁ
బఱతెంచియార్చినఁ బవననందనుఁడు
[2]రయమునవీడొక్క రాక్షసుండేమొ,
యనుచుఁగోపముతోడనాతనిఁదాఁకెఁ
బెనసియత్యుగ్రుఁడై పేర్చివాలమునఁ
బడయక ధీరుఁడై తఱచిరాఁదిగిచి
చలమున నిర్జించి చట్టలఁజాపి
సంధులు విఱిచియు శల్యముల్ పెఱికి
శల్యంబులొకవంక చట్టలొకవంక
సంధులుచట్టలు సరినాల్గుదిశలఁ
జీకాకుపడ వైచి చలఁగి యార్పుటయు
నంతలోపలవాఁడు అతిరభసమున
నార్చిముందటనిల్వ నావాయుసుతుఁడు
మాయావివీఁడని మదివిచారించి
"ఓరి! సహింపరా! ఉగ్రదానవుఁడ!
చెలువొంద నీమాయఁ[3]జీల్చివై చెదను
యేలగర్వించెదవింక నాయెదుట
బ్రతికిపోయితివేనిబంటు[4]నేననుచు."
రయమునఁబఱతెంచి రాక్షసుఁదాఁకెఁ
దాకినవాడంత దర్పించిపలికె

---

[1]రక్షించి. [2]రయమునవిండొక్క రాక్షసుండొకొని [3]సంహ్వారించెదను. [4]కాదనుచు.

" వనచరాధమ! నీవు వసుమతిమీఁదఁ
బంతంబులాడెదు పగవారియెదుట
హరిహరాదులకైన నజునకైన
దిక్పాలకులకైన దేవేంద్రుకైనఁ
గాలాంతకులకైనఁ గదనరంగమున
నొనరంగఁ[1]బొసఁగదు యోరి! నన్నెదురఁ
గొనరొని ప్రేలెదు కోతినీవెంత
నీసత్వ మరయంగ నేనుంటిగాని
నీవెంతరా! ఓరి! నిమిషంబులోనఁ
గదిసిమ్రింగెద నిన్నుఁగరుణఁబోవిడిచి "
యనుచునుద్ధతితోడ హనుమంతుడాఁకి
కొమిడిసికైదువఁగొని వారబాయువెలికి
ఝుంకెలుహుంకృతుల్ సరినెగుడుచుండ
నట్టహాసంబులు నార్పులు చెలఁగ
మరిహనుమంతుండు మైరావణుండు
రయమునబోరాడి రావణుఁబట్టి
దవడలఁ [2]దెగఁదన్ని దంతముల్ పెటికి
కండలఁ దెగఁగోసి కఱకురక్కసుని
యముకలు ప్రేవులు యేపుతోఁజిదిపి
మాంసరక్తంబుల మజ్జమేధముల
వడిచూర్ణములుఁజేసి వసుమతిమీఁద
వెసజల్లి సరిలేని వేడుకతోడ
సమసెరావణుఁడని సంతోషమంది
మారుతసుతుఁడేఁగ మైరావణుండు[3]
అప్పుడు చనుదెంచి యార్చిబిట్టెగసె,

---

[1] దలపోయవోరి. [2] వసనాటి. [3] చం.. ......

కలకలనవ్వి యక్కరువలి సుతుఁడు
మదిలోన వెఱగంది మాయావిఁజూచి
"పొలుపొంద దురములో భుజబలంబునను
నెంతబల్లిదునైన [1]నెదిరింపవచ్చు
చచ్చియుఁజావఁడీ చపలరాక్షసుఁడు
యేమిసేయుదువీని నెట్లు[2]వధింతు."
అనియిట్లు చింతించు ననిలజుఁజూచి
యంతరంగంబున నతివ దోర్దండి
మారుతతనయుఁడు మైరావణుండు
నేకాంగులై పోరి యెంతయునలసి
నివ్వెఱఁగందుట నిజముగాఁజూచి
యచ్చటఁ జనుదెంచి యావాయుసుతునిఁ
గనుఁగొనిపలికె నాకాంతదోర్దండి
మారుతాత్మజ! వీనిమాయలఁబొంది
కాలదత్తునిసుతుఁ గదనరంగమునఁ
బొడఁజూప వలదని బుద్ధిగాఁజెప్పి
యేకాకియితనితో నేలపోరెదవు
చలమునవీఁడేల చచ్చు యుద్ధమున
మర్మంబుఁజెప్పితి మఱచితివీవు
(అనఁదనమనమున నతివనుబాగడి)
కరమర్థిఁదెలిసి యాకరువలిసుతుఁడు.
పొలుపొంద గిరిఁ[3]గూర్చి పోయేటియవుడు
మదిలోనఁజింతించి మారుతాత్మజుని
మఱమునఁబలికె నామనుజభోజనుఁడు.

---

[1] రొుపపణవచ్చు. ధరించు. [3] నాగిరిబా.

" ఓరి! వానర! నీవుయొంటి నా పురముఁ
జొచ్చితివెఱవక శూరతమెఱసి
యదియునుఁగాక నీ వాహవంబునను
(నాతోడఁ బోరుట యలవియేనీకు)
నీరేడుజగములు యేవుమై నిలువ
హరిహరబ్రహ్మదులాదిగాఁగలఁగ
దేవతాదులనెల్ల ధీరతమెఱసి
బవరంబులోఁదొల్లి [1]పడఁద్రోసినాఁడ
వలనుప్ప నను గెల్వ వనచర! నీకు
నలవియె తలపోయ నజ్ఞానబుద్ధి!
పోరఁజూచెదవింకఁ బొలియకఁబొమ్ము "
అనవుఁడు కోపించి యావాయుసుతుఁడు
మాయావి దెసఁజూచి మరికోపగించి
" ఓరి! పాపాత్ముడ! ఉపమింపరాని
తరుచరసేనాబ్ధిఁదగ మోసపుచ్చి
దశకంఠు పనుపునదానవ! నీవు
రాజులఁదెచ్చితి రభసంబు మెఱసి
అనుచు గర్వించెద వాత్మలో నీవు
(మొగతన మిదియౌనె మూర్ఖతఁ
చెలువొంద వానరసేనపై వచ్చి
తెఱఁగొప్ప రాజులఁ దెచ్చితివేని
మగవాఁడవనవచ్చు మహిలోననిన్ను
నెఱుఁగకుండఁగఁగుక్కయిలుఁ జొచ్చినట్లు
ఘనులనిక్కడఁదెచ్చి గర్వించినావు)

---

[1] పరపినవాడ.

నీపాటుఁజూడవు నీవుత్రుళ్ళెదవు
ధరణిజఁ దెచ్చిన దశకంధరుండు
తలలుతప్పలుగాఁగఁదాఁగూలుచుండుఁ
జలమున నిన్నుఁజంప సమకట్టినాఁడు
(కూపానఁ) బడనుండఁ గొమరొప్పఁదనదు
వెనుకవానికిఁ జేయివెసనిచ్చినట్లు
గులమును [1]జెఱచిన కుత్సితుండతఁడు
చెలువొందవానికై చెడితివి నీవు
పొలుపొందరాజ్యంబుఁ బోనాడుకొంటి
నావానివలెవచ్చి నను మోసపుచ్చి
నీచావుఁగానక నీవునేఁడిట్లు
నీపాలవిధిదప్పె నేనేమిసేతు
[2]పొలుపొందగా నిన్నుఁ బొగడఁకొనెదవు
మాయావి నీతోడ మాటలేమిటికి
నీలావుఁబరికింప నేనుంటిగాక
నీవెంతరావోరి! నినుఁ దోకఁగట్టి
పొలియింతు దివిజులు పొగడుచునుండ
నీమాయలన్నియు నీరుగావింతు ''
అనుచు వాయుజుఁడట్టహాసంబుఁజేసి
యొడిసికైదువఁగొని యుగ్రతమెఱసి
మల్లయుద్ధంబున మదమెల్లనణఁచి
తనవాలముఖమున తాఁజుట్టిపట్టి
పెనచిరాఁదిగిచియుఁ బెంపొనరించి
హుంకారరవమున నుర్వీకంపింపఁ

---

[1] చెడగోరినచ్చుతుండువాండు. [2] పొలుపొందగానిన్ను నీవె పొగడెదవు.

గరువలిసుతుఁడంతఁ గరమప్పళించె
నీభంగిఁదమలోన నిద్దఱుఁబెనఁగఁ
[2]బాయుచుఁగూడుచు బాహుదండముల
[3]వేయుచుఁబాయుచు విఱిగిపారుదురు
పిడికిళ్లఁబొడుతురు పృథులవేగమున
నార్పులుబొబ్బలు నట్టహాసములు
ఘంకెలు హుంకృతుల్ సాహసంబులునుఁ
దమలోన దిక్కులు తగులుకొన్నట్లు
గొండలలో రెండు కొండలుగ్రతను
దట్టించియుద్ధతిఁ దాఁకినయట్లు
పోరాడిరిద్దఱు పోలురాజేంద్ర!
వెలయుమీ కెలుఁగింప విస్మయమయ్యె
నేమని చెప్పుదు నినకులాధీశ!

—: హనుమంతుఁడు మైరావణుని సంహరించుట :—

హనుమంతుడంతలో నతిరౌద్రవృత్తి
మైరావణుఁబట్టి మానంబువుచ్చి
ముక్కులుఁజెవులును మొదలంటఁజిదిమి
తనరంగతనరోమతతులచేనతని
సంధిసంధికిఁగట్టి [5]సత్త్వంబుమెఱయ
మెయిఁగట్టి కాలితో మెదలరాకుండ
సర్వవాయువులును [6]సరగొప్పఁగట్టి 750
పరఁగ వింధ్యాచలప్రాంతంబునందు
నొకకాలువెట్టి వేరొకకాలనతని

[1] గాలితనూజుండు. [2] పాయుదురుకూడుదురు. [3] వేయుదురు పాయుదురు. [4] దిక్కులు తమలోనదిరిగొన్నయట్లు. [5] బలమెల్లబుచ్చి. [6] చదరకుండఁగఁగట్టి.

మెడఁద్రొక్కిపట్టి యామేరువునందు
వరబలంబునఁజేసి [1]వాడుస్వజీవ
[2]మక్కడదాఁచిన యాగుండుఁజూచి
దోర్దండి చెప్పిన తొట్టిమార్గమున
నెట్టని తుమ్మెదలేడు వాకిళ్లు
జొచ్చుట[3]నొక్కటఁ జోద్యంబుఁజూచి
యాతుమ్మెదలఁబట్టి యనయనొక్కటనుఁ
బట్టిచంపకవీని ప్రాణముల్ పోవు
పట్టిననొండొంటి పారిపోయెడిని
యేభంగిఁబట్టుదు (నేమిసేయుదును)
[4]అనియిట్లు జింతించి యనిలజుఁడంత
[5]గుండుతోఁ (దనువానిగుల్లంగఁజఱచె)
(చఱచినం) తటవాఁడు చయ్యనవచటఁ
గదలక మెదలక కడచినయట్లు
బలువిడి ధరఁగూలి ప్రాణముల్ విడిచె.
పిడుగు[6]వడినఁగూలు పృథివీధరంబు
పగిది వసుమతిపైఁబడియె రావణుఁడు
అప్పుడు రణభూమి యతిభీకరమున
మోములుశిరములు ముక్కుడొక్కలును
దుండంబులుఁజెవులు తునియలై పడ్డ
కరులు తురగములు ఘనముగా మడియఁ
గొఱప్రాణములతోడఁ గూడినభటులు
మేటిరాక్షసులును మిన్నులుముట్ట
నాడెడు నట్టలు నడేలు భూతములు

---

[1] అతండుతనజీవ. [2] యందులోదాఁచినాగుండుచూచి. [3] రొక్కట సాధ్యంబు.
[4] తనమనమునచింతించి మారుతియంత. [5] గుండ్లతొ నెమనకూట..... [6] వేసిన.

పాడెదు ఢాకినుల్ భైరవం బెసఁగ
మాంసరక్తములకు మఱిగి భూతములు
పారుచుఁ దారుచు [1]భ్రమసి యాడుచును
నేపార రుధిరంపుటేటి లోపలను.
నీదాఁడుచును మదికిచ్ఛలంబైన
హాహారవంబుల నానందతతుల
నంజుళ్లు మెక్కుచు నావాయుసుతునిఁ
బొగడుచుండెను మహాభూతసంఘములు
పరగనత్తలకునుఁ బడుచుకోడండ్లు
వండఁదఱిగినరీతి వడినుండెరణము.
అప్పుడానందించిరఖిలదేవతలు,
పరఁగంగ హనుమంతుపైఁ బుష్పవృష్టి
నరుదుగాఁ గురియించి రాకాశమునను
దీవించిరప్పుడు దేవతలెల్లఁ
బాతాళవాసులుఁ బ్రస్తుతిఁ జేయ
వెలయంగనహిరాజు వేయివిధముల
నరుదుగాఁబొగడె నాహనుమంతులావు.

—: మాతంగి విలపించుట :—

అంతరావణుపత్ని యడలుచువచ్చి
తనపతి మీఁదను దామొదుకొనుచుఁ
"బోయితేరావణ! భువనైకవీర!
చెప్పిన నామాట చెవిసోకనీక
పొలుపొంద రాజ్యంబుఁ బోనాడుకొంటి

[1]పరిణమింపుచును. [2]హాహాసాలార వ్రగములానందతతుల. [3]పరంగనంతలకు భాసనంబునకు.

నీపాలివిధి తప్పనేనేమినేతుఁ
బరఁగ రాఘవుతోడి పగవలదంటిఁ
బవనజుండెట్టిన బ్రతుకనీడంటిఁ
(గని తెచ్చి) నీచావుఁగానలేవైతి
నీపనియిట్లుండ నేమనవచ్చు
నెక్కడిదశకంఠుఁ డెక్కడిచెలిమి
మదిమదినుండి నీమదమార్చుకొంటి
తనకునెక్కడిదిక్కు దానవాధీశ!"
(అని వేయి) భంగులనడలుచుండఁగను
సుతునిఁదోడ్కొనివచ్చె (సుదతిదోర్దండి)
(పరఁగంగ) హనుమంతు పదములకెఱఁగి
సురకంటకునిచావుఁ జూచి శోకించి
మాతంగినూరార్చి మైరావణునకు
నగ్నిసంస్కారంబులమరంగఁజేసి
మువ్వురుహనుమంతు [1]ముందఱనిలువ

—: హనుమంతుఁడు మాతంగి నూరార్చి నీలమేఘ రూపవతులకుఁ బెండ్లి చేయించి పాతాళలంకకుఁ బట్టంబుఁ గట్టుట :—

మారుతసుతుఁడంత మాతంగిఁజూచి
" కరమర్థి శ్రీరాముకారణంబునను
మదమత్తుఁడై వచ్చె మైరావణుండు
కరమర్థి నాతఁడు కనియెస్వర్గంబు
నటుగాన వెఱవకుమతివరో! నీవు
నీదు మేనల్లుఁడు నిజధర్మపరుఁడు

మువ్వురు. గాంచెద, [3] వెఱ.........రో నీవు.

విష్ణుభక్తుఁడు మహివినయపరుండు
అతనికి నీకూఁతు నారూపవతినిఁ
(సొంపు మీరఁగనిచ్చి పెండ్లిగావించి)
చెలువొందగాబంధు జనులునుఁగూడఁ
బొలుపొంద సౌభాగ్య భోగసంపదల
ననుభవింపుమగాక యడలకు''మనుచు
మాతంగిశోకంబు మాన్పియంతటను
మంత్రులహితులను మరిపురోహితులఁ
బరఁగంగఁబిలిపించి పవనసందనుఁడు
నీలమేఘునిఁదెచ్చి నిజ[1]సదనమున
నారూపవతికన్య ననురాగముననుఁ
బొలుపొందనతనికిఁ బెండ్లిసేయించి
పాతాళలంకకుఁ బట్టంబుఁగట్టి
శ్రీరామనామము చెల్లునందాఁక
చెలువొందరాజ్యంబు సేయుమీవనుచుఁ
బొందుగానతనికి బుద్ధులుఁజెప్పి
తెఱఁగొప్ప బహువిధ దీవెనలిచ్చి
ధర్మంబు దయయును దగవునుహితవు
మరినీవుతప్పకు మంత్రులబుద్ధి
నతిభక్తి[2]వినుమంచు నతనికిఁజెప్పి
మానంబుఁగాచిన మగువదోర్దండిఁ
బిలిపించినతిభక్తిఁ బ్రియములుఁబలికె
"నరుడుగానీ[4]తోన నాడినమాటఁ
జెల్లించితిని''యని చెప్పియాతఁడామె

---

[1]శోభనమున. [2]భక్తి......... [3]పిలిచియు. [4]నీతోన.........

—: హనుమంతుఁడు రామలక్ష్మణ సహితుఁడై మత్స్యవల్లభుని సాహాయ్యమునఁగొలనుదాఁటి వానర సేనలఁగలియుట :—

వారలవీడ్కొలిపి వాయునందనుఁడు
కరమర్థిరాజుల కడకేఁగుదెంచి
మహినొప్ప(నాయుక్కు) మందసంబూడ్చి
పొలుపొంద నాదివ్య (పురుషులఁ) జూచి
మెల్ల నేవారలు మేల్కొనకుండఁ
దనదుహస్తంబునఁ దాఁగొనివచ్చి
(మారుతతనయుండు మత్స్యవల్లభుని)
(తలచెనంతటవాఁడు తడయకవచ్చి)
ముదమొప్పఁ దనతండ్రి ముందటనిలిచి
సరగరాజులజూచి సంతోషమంది
రాజులఁదండ్రిని రయమున మెఱసి
వీపుపై నిడుకొని విపులసత్వమునఁ
గొమరొప్పగా[1] వారిఁ గొలనుదాటించి
ధరణీశులనుదించి దండంబుఁబెట్టి
హనుమంతునకుమ్రొక్కి హస్తముల్ మొగిచి
తండ్రి! యెక్కడనైనఁ దరియైనచోటఁ
దలఁచిన వచ్చెద దనరంగ వేగ
నని చెప్పిమగుడ వాఁడాత్రోవఁజనియె
వాయునందనుడంత వసుధీశవరుల
వలనొప్పఁగొనివచ్చి వనచర సేనఁ
గలియంగవచ్చినఁ గపివరులెల్ల
సుగ్రీవుఁడాదిగా సారదివానరులు

[1] వించిగొలువులోపలను.

నేపారననిలజు కెదుఱుగావచ్చి
పదివేలభంగులఁ బ్రస్తుతిఁ జేసి
కొనిపోయిమిమ్మునుఁ గుశశయ్యమీఁద
నునుపనంతటిలోనె యుదయించెనినుఁడు,
అనియిట్లు మునివరుఁడనిలజుమహిమఁ

—: శ్రీరామచంద్రుఁడు హనుమంతునిఁ బొగడుట :—

జెలువొప్ప వినుపింప శ్రీరామచంద్రుఁ
డానందమునుఁబొంది యామునీశ్వరుని
పాదపద్మములకు భక్తితో మ్రొక్కి
సంయమీశ్వరుఁజూచి సంతోషమంది
" నాఁడునిద్రింపుచు నాలోననిట్టి
భావంబుతోఁ చగా భయమందిచూచి
(గుహఁబోలు) చోటికి కొనిపోయినట్లు
....
....
....
మీరుచెప్పంగ సమీరనందనుని
బంతంబువినఁగల్గె ఫలమయ్యెనాకు."
అనిహనూమంతుని నతివేడ్కఁజూచి
[2]కరమునసుండెడు ఘననవరత్న
హారంబులన్నియు నరయఁగనిచ్చి
బహురత్నచయమగు పతకంబుఁబెట్టి
చెలఁగి కిరీటంబు శిరసుననుంచి

---

[1]మీరానతి ్రనా......నుంతు, [2]కరకర నుంచెదుకడు నవరత్న.

మన్నించి కౌఁగిట మానుగాఁ జేర్చి
వాయుతనూజుని వలనొప్పఁజూచి
"తెలిఁగొప్ప నీలావు తెంపుగాఁజేసి
దానవాంబుధి [1]దాఁటి ధరణిజఁగొనుచుఁ
జెలువొప్ప రాజ్యంబు సేయంగఁగలిగెఁ
గ్రమమొప్ప సిద్ధించుఁ గ్రతు కోటిఫలము
అటుగాననీవు నాయర్ధాసనమున
గూర్చుండు [2]మనిలజ! కోర్కె దీపింప"
అనిపల్కె రఘురాముఁడా మునికనియె
"మునినాథ! వానరముఖ్యుండ నేనుఁ
బొత్తునఁగుడువక పొసఁగదుమనసు"
అనవ్రండు మునినాథుఁ డతిసంతసమున
శ్రీరాఘవేశ్వర! శ్రీరామచంద్ర!
[3]వారిధిగాంభీర్య! వరమేరుధైర్య!
పాతకారులు యెల్ల భస్మమైపోవుఁ
దలఁచినంతట వారితలఁపు సిద్ధించు
మీకృపఁబొందె సమీరనందనుఁడు
యాతనిఁదలఁచిన నెల్ల కార్యములుఁ
బడయుదురటుగాన భానుకులేశ!
అటుగాననీవిట్లు.........
.........భంగులనమ్ము నీశ్వరుఁడు,
పరఁగ శ్రీరామునిఁ బ్రస్తుతిసేయు
మొక్కె హనుమంతుండు మునివరుకవుడు
సద్భక్తి............. గాఁగ మెఱఁగి

[1]గడచి. [2]మనవుండు. వరనిధి గాంభీర్య మేరుధైర్య. [4]మీకృపబడశిన మిహిరనందనుండు.

మోరకంకణములుమా..........,
.... పట్టుపచ్చడముఁ 830
గట్టంగ నిచ్చినకడు భక్తితోడ
ధనము దాన్యంబులు.............,

25147

తప్పొప్పులపట్టిక.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
1	12	వేఁగఁ	వేగ
4	2	రంజిల్ల పజ్జను	రంజిల్లఁబజ్జను
,,	3	మొదలుగాపరమహర్షమున	మొదలుగాఁబరమహర్ష మున
,,	15	రంజిల్లుచున్న.	రంజిల్లుచున్న
,,	24	జెలగి	జెలఁగి
5	15	వీరులతోఁడ	వీరులతోడ
,,	21	సుగ్రీవుడాఁదిగా	సుగ్రీవుఁడాదిగా
,,	23	కరముగ్ధి	కరమర్థి
7	3	గరముగ్ధి	గరమర్థి
,,	4	వెరగొప్ప	వెరఁగొప్ప
,,	6	దరుచర్లతోఁడ	దరుచర్లతోడ
,,	7	వెలయు	వెలయు
,,	21	చదురుఁడై	చతురుఁడై
8	5	బ్రహ్మాస్త్రనిహతికిఁజద్ధుడై	బ్రహ్మాస్త్రనిహతికిబద్ధుఁ డై
9	6	వేదనబొంది	వేదనఁబొంది
10	6	జంచలిఃపకలావు	జెంగలించుచులావు
,,	21	యాతెరంగంతయు	యాతెఱంగంతయు
,,	8	వసిష్ఠుడు	వసిష్ఠుఁడు
12	6	సిద్ధించు	సిద్ధించుఁ
,,	7	పరఁగ	బరఁగ

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
13	15	యతనికౌఁగిట	యతనిఁగౌఁగిట
14	11	నెఱఁగి	నెఱిఁగి
,,	16	బగవారిఁగూఁడె	బగవారిఁగూఁడె
15	3	మెరుఁగవే	మెఱుఁగవే
,,	7	నెఱఁగన	నెఱిఁగిన
,,	17	పరగంగ	పరఁగంగ
,,	20	ధనుజాధినాథ !	దనుజాధినాథ !
16	2	గోరెఁడువాఁడు	గోరెడువాఁడు
,,	11	బరగంగ	బరఁగంగ
,,	17	నీవార్తపుత్తేరనచట	నీవార్తఁబుత్తేరనచట
23	14	కొమరొప్ప	కొఱఁగొప్ప
24	14	పగవానిపొంగడెను	పగవానిఁబొంగడెను
25	11	అనగ	అనఁగ
,,	21	దాల్చి	తాల్చి
,,	23	గానననిప్పుడు	గాననిప్పుడు
26	7	నెఱుయంగ	నెఱయంగ
,,	20	ముఱ్కువిఱిగిన	ముక్కువిఱిగిన
27	3	యిదియేమి	నిదియేమి
,,	14	తాకి	తాఁకి
28	13	మైరాపణుఁడు	మైరావణుఁడు
,,	17	శరణువేడిన	శరణువేఁడిన
,,	18	గావఁగనేరదితడు	గావఁగనేరదితఁడు
,,	20	యాత్మభంధుఁడవు	యాత్మబంధుఁడవు
29	23	బరగంగఁజెప్పి	బరఁగంగఁజెప్పి

పుట.	పంక్తి.	తప్పి.	ఒప్పు.
30	7	మెల్లెఱుఁగవచ్చు	మెల్లెఱుఁగవచ్చుఁ
,,	8	కానిమాటలు	గానిమాటలు
31	10	బరగనిద్దఱనుఁ	బరఁగనిద్దఱనుఁ
32	15	మఱసించి	మఱపించి
33	5	న్రాగ్రహంబొంక	నాగ్రహంబొంద
,,	6	సుగ్రీవుఁడు	సుగ్రీవుఁడు
35	11	నన్నసు	నన్నను
40	12	చెదఱకపోవ	? చెదఱకపోవ
,,	20	వాయునందనుడంత	వాయునందనుఁడంత
41	16	పృత్తాంతమెల్ల	వృత్తాంతమెల్ల
46	9	పురవిధి	పురవీధి
47	22	అంజనేయుఁడు	ఆంజనేయుఁడు
,,	23	పృత్తాంతమును	వృత్తాంతమును
,,	24	అనియిట్టుపలుకుచు	అనియిట్లుబలుకుచు
51	9	మైరావణేశు	మైరావణేశుఁ
54	9	సూదిముఖండు	సూదిముఖుండు
57	6	ధీరుడై	ధీరుఁడై
59	16	సేనాథిపతి	సేనాధిపతి
,,	17	వజ్రకవచునిమెడఁ	వజ్రకవచుమెడఁ
60	13	దాకిన	దాఁకిన
61	15	గదనుఁగ్రుడగుచుఁ	గదనుగ్రుఁడగుచు
62	7	బద్రుఁడో	భద్రుఁడో
,,	17	యవలీలకొనినొగల్	యవలీలఁగొనినొగల్
63	1	తునుకలుగాచేసి	తునుకలుగాఁజేసి

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
,,	5	మైరాపణుండత్యుగ్రుఁడగు చు	మైరావణుండత్యుగ్రుఁ డగుచు
,,	7	వీడొక్క	వీఁడొక్క
,,	15	చలఁగి	చెలఁగి
,,	24	దాకినవాడంత	దాఁకినవాఁడంత
64	16	రయమునబోరాడి	రయమునఁబోరాడి
,,	21	వసుమతిమీద	వసుమతిమీఁద
65	2	వెఱగంది	వెఱఁగంది
,,	10	మె తయు	యెంతయు
66	19	మూర్ఖతఁ	మూర్ఖతగాని
67	23	బెంపొనరఁచి	బెంపొనరించి
68	12	మీకెఱుఁగిఁప	మీకెఱిఁగింప
70	9	పరగ	పరఁగ
71	21	నాతఁడు	నాతఁడు
,,	22	వెఱవకు	3 వెఱవకు
72	8	పురోహితులఁ	పురోహితులఁ
73	21	వాయునందనుడంత	వాయునందనుఁడంత
,,	24	సుగ్రీవుడాఁదిగా	సుగ్రీవుఁడాదిగా
74	12	బావంబు	భావంబు
,,	13	చోటికికొనిపోయినట్లు	చోటికిఁగొనిపోయిన
76	3	నిచ్చినకడు	నిచ్చినఁగడు